epaper.samayamdaily.net APTEL/2006/18267
STV SAMAYAM
# సమయం
మన గొంతుకకే.. మన పత్రిక  తెలుగు దినపత్రిక
సంపుటి: 19 | సంచిక: 110 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



# దేశాభివృద్ధికి క్యాబినెట్ 'మెగా' బూస్ట్

- రూ. 1.60 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఓకే!
- బ్రహ్మపుత్ర నది కింద భారీ అండర్ వాటర్ టన్నెల్
- తెలంగాణలో కొత్తగా 4 లైన్ల రహదారి..
- రైల్వే లైన్ల విస్తరణకుగ్రీన్ సిగ్నల్

పీఎంఓ ఇకపై 'సేవతీర్థ్'

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది.

..4లో

# 3,32,205


## 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ రూపకల్పన

శాసనసభలో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- బడ్జెట్: రూ.3,32,205 కోట్లు
- రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు
- మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు
- రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు
- ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లు

శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు.

5



# 'అది నకిలీ సమావేశం'

రైతులతో రాహుల్ భేటీపై బీజేపీ విమర్శలు

రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమ మైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు.

4



# హంగ్ మున్సిపాలిటీలపై 'హస్తం' నజర్

మేయర్, ఛైర్మన్ పీఠాలే లక్ష్యంగా వ్యూహం

38 హంగ్ బల్దియాలపై ప్రత్యేక ఫోకస్

- స్వతంత్రులకు కాంగ్రెస్ గాలం
- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- వడ్డేపల్లి ఫార్వర్డ్ బ్లాక్ కౌన్సిలర్లతో సీఎం భేటీ
- ఆయారామ్ గయారామ్‌ల హడావిడి

2

# రేపు అమరావతికి బిల్ గేట్స్

అమరావతికి సోమవారం బిల్ గేట్స్ వస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బిల్ గేట్స్‌ను 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత తనదేనని అన్నారు. ఇదో డెస్టినీ అని తెలిపారు. తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రీటెక్ కోసం వచ్చారని, ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారని చెప్పారు.

- 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే: సీఎం చంద్రబాబు
- తొలిసారి హైటెక్ సిటీ, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం వచ్చారు
- ఇప్పుడు సంజీవిని పథకం కోసం వస్తున్నారు
- సంజీవిని పథకానికి ఆర్టీజీఎస్‌లో కార్యక్రమం రూపొందించామన్న సీఎం చంద్రబాబు

3





# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు కమాండోల మృతి..
- ట్రక్కును ఢీకొన్న కోబ్రా కమాండోలు కారు

2

# రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం


17 తేదీ ముహూర్తంగా నిర్ణయం..

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా..



ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని జమ చేయాలని నిర్ణయించింది.

2



# స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం

పోలీసుల మెరుపు దాడిలో 45మంది అరెస్ట్

2

# కరీంనగర్ పీఠం బీజేపీదే



- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్

3

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు




- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3



# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## నలుగురు కమాండోల మృతి..

## ట్రక్కును ఢీకొన్న కోబ్రా కమాండోలు కారు

**ఛత్తీస్‌గఢ్, ఫిబ్రవరి 14:** ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్‌తారి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం జిల్లాలోని ఖ్రిపి బైపాస్‌పై ఆగి ఉన్న ట్రక్కును.. కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురు కమాండోలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నలుగురు కమాండోలు ఒకేసారి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ధమ్‌తారి జిల్లాలోని ఖ్రిపి బైపాస్‌పై ఆగి ఉన్న ఒక ట్రక్కును కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సెలవు మంజూరు చేసిన తర్వాత కమాండోలు జగదల్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు వెళ్తుండగా.. ముందు వెళ్తున్న ట్రక్కును వారి కారు వెనుక వైపు బలంగా ఢీకొట్టింది. మృతులు ముఖేష్ కుమార్, ఉమేంద్ర సింగ్, రాజ్ కుమార్ గౌర్, డ్రైవర్ హీరాలాల్ నగర్‌గా గుర్తించారు. మరో కమాండో అభిమాన్ రాయ్‌గా గుర్తించారు.

# రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం

## కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** హైదరాబాద్ బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

## ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** ఫార్ములా–ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా–ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

# ఎక్స్ అఫీషియో సభ్యుల ఓటుపై ఈసీ స్పష్టత

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం–2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# హంగ్ మున్సిపాలిటీలపై 'హస్తం' నజర్

మొదటి పేజీ తరువాయి

దాటని మున్సిపాలిటీల్లో స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు కీలకమవుతుండటంతో వారిని ఆకర్షించే దిశగా చురుగ్గా ప్రయత్నాలు సాగిస్తోంది. ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు అనుకూలమైన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట 10వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. నారాయణపేట మున్సిపాలిటీలో మొత్తం 24 స్థానాల్లో భాజపా 11 గెలుచుకోగా, స్వతంత్ర అభ్యర్థి చేరికతో బలం 12కి చేరింది. దీంతో ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్‌అఫిషియో ఓటు కీలకంగా మారనుంది.



## బెల్లంపల్లిలో బీఆర్ఎస్ బలం పెరుగుదల

బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాల్లో కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం లభించాయి. తాజా చేరికలతో బీఆర్ఎస్ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు.

## వడ్డేపల్లి కౌన్సిలర్ల భేటీ

జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు స్పష్టం చేశారు. అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం మీద హంగ్ మున్సిపాలిటీల్లో స్వతంత్రుల పాత్ర కీలకంగా మారగా, ఛైర్మన్ ఎన్నికల ముందు రాష్ట్ర రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

- హత్యకు ఉపయోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం
- భూ వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి





**రంగారెడ్డి, ఫిబ్రవరి 14:** మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు. చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

# అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య


## కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్‌నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

# స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం

## పోలీసుల మెరుపు దాడిలో 45మంది అరెస్ట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ పరిధిలో స్పా సెంటర్ల పేరుతో సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని గాయత్రి రెసిడెన్సీలో ఉన్న 'ఆసన వెల్నెస్ స్పా' సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతుందన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు మొత్తం 15 మంది యువతులను, 30 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు నిర్వాహకులు కాగా, మిగిలిన 27 మందిని విటులుగా గుర్తించి అందరిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల విచారణలో ఈ దందాకు సంబంధించిన షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్ అనే వ్యక్తి గత ఏడాది కాలంగా ఈ స్పా సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఫుల్ బాడీ మసాజ్, అరోమా మసాజ్ వంటి పేర్లతో కస్టమర్లను ఆకర్షించి, లోపల నిబంధనలకు విరుద్ధంగా క్రాస్ మసాజ్ , వ్యభిచార కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తేలింది. ఈ ముఠాకు కూకట్‌పల్లి 9వ ఫేజ్‌లో కూడా మరో బ్రాంచ్ ఉన్నట్లు సమాచారం అందడంతో, పోలీసులు ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. ఈ రైడ్ సందర్భంగా నిందితుల నుంచి పోలీసులు 45 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్పా సెంటర్ల ముసుగులో ఇలాంటి అసాంఘిక పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పట్టుబడ్డ యువతులను రెస్క్యూ హోమ్‌కు తరలించగా, నిర్వాహకులు , విటులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. నగరంలో ఇలాంటి అక్రమ సెంటర్ల జాబితాను తయారు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# బీజేపీతో బీఆర్ఎస్ పొత్తులకు తెర

## తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బీఆర్ఎస్

## సీపీఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం

## జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

## కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి.. డిప్యూటీ మేయర్ కాంగ్రెస్‌కు ఖరారు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 :** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై ఆయన మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో నిర్వహించిన ఈ సమావేశంలో ఫలితాలపై విశ్లేషణతో పాటు భవిష్యత్ వ్యూహాలపై చర్చించారు. ముఖ్యంగా నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను దక్కించుకునే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంచి ఫలితాలు సాధించిన మంత్రులు, పార్టీ నేతలను సీఎం అభినందించారు. రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని సీఎం పేర్కొన్నారు. "గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేసింది. ప్రజల విశ్వాసమే ఈ విజయానికి పునాది" అని వ్యాఖ్యానించారు. ఎన్నికల విజయం ఆరంభం మాత్రమేనని, అసలు అభివృద్ధి ఇప్పుడే ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. హంగ్ పరిస్థితులు ఉన్న మున్సిపాలిటీల్లో వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని, అవసరమైన చోట మిత్రపక్షాలతో చర్చలు జరిపి పీఠాలను దక్కించుకోవాలని సూచించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం కోసం మజ్లిస్‌తో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు ఆదేశించారు. ఇదిలావుంటే, భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ రాష్ట్ర నేత పల్లా వెంకట్ రెడ్డి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన అనంతరం కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో మేయర్ పదవిని సీపీఐకి, డిప్యూటీ మేయర్ పదవిని కాంగ్రెస్‌కు కేటాయించేలా అవగాహనకు వచ్చారు. ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆరెస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో విజయం సాధించారు. స్వతంత్రుల్లో పలువురు కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించడంతో కూటమి బలం 29కు చేరింది. దీంతో మేయర్ పీఠంపై ఉత్కంఠ నెలకొంది. అయితే బీఆరెస్‌కు చెందిన 8 మంది కార్పొరేటర్లు తాము పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. తాము అమ్ముడుపోయామంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమని వీడియో ద్వారా వెల్లడించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా మార్చాలని, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భవిష్యత్ ఎన్నికలకూ ఇదే స్ఫూర్తితో సిద్ధం కావాలని ఆయన సూచించారు.



# కరీంనగర్‌లో బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయం

## మేయర్ పదవి కోసం కాంగ్రెస్, ఎంఐఎంతో జట్లు

## తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్న కేంద్రమంత్రి బండి

**కరీంనగర్, ఫిబ్రవరి 14:** కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర్' పదవి కోసం బీఆర్ఎస్ తన సిద్ధాంతాలను పక్కన పెట్టి కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆర్ఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ మీడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు

## మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు: మాజీమంత్రి తలసాని



**సిద్దిపేట, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు. తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

## నైతిక విజయం తమదే అన్న వేముల



**నిజామాబాద్, ఫిబ్రవరి 14:** మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్వినయోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.



సంపాదకీయం

# తొలిదశ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ శనివారం ముగిసింది. రాజ్యాంగపరమైన ప్రక్రియలైన రాష్ట్రపతి ప్రసంగం, కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటి కార్యక్రమాలు పూర్తయ్యాయి. అయితే దేశవ్యాప్తంగా ప్రాధాన్యం గల అనేక అంశాలపై సార్థకమైన చర్చలు జరగకపోవడం పట్ల రాజకీయ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లా తీరుపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షం తమకు సరైన అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించగా, అధికార పక్షం మాత్రం నియమావళి ప్రకారమే సభను నడిపిస్తున్నామని స్పష్టం చేసింది. పార్లమెంట్ చరిత్రలో స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టడం అరుదైన పరిణామమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బడ్జెట్ కేటాయింపుల విషయంలో కూడా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. కొత్త సంక్షేమ కార్యక్రమాల కంటే పాత పథకాలకే ప్రాధాన్యం ఇచ్చారని, ఉపాధి, వ్యవసాయం, ధరల పెరుగుదల, యువత నిరుద్యోగం వంటి కీలక సమస్యలపై స్పష్టమైన చర్యలు కనిపించలేదని ఆరోపించారు. ప్రభుత్వం మాత్రం ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా బడ్జెట్ రూపొందించామని వెల్లడించింది.

**“ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అనేక జాతీయ అంశాలు ప్రస్తావనకు రావాల్సి ఉన్నప్పటికీ, విస్తృత స్థాయిలో చర్చ జరగలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యసభలో సమాధానం ఇచ్చినప్పటికీ, లోక్‌సభలో మరింత సమగ్ర సమాధానం అవసరమని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం పరిమితమైందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. మరోవైపు, ఆయనపై అనర్హత ప్రతిపాదన తెరపైకి రావడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. దీనిని ప్రతిపక్షాలు కక్షసాధింపు చర్యగా అభివర్ణించగా, అధికార పక్షం మాత్రం సభా నియమాల ప్రకారమే వ్యవహరిస్తున్నామని తెలిపింది. ”**

అమెరికాతో వాణిజ్య ఒప్పందం, యూరోపియన్ యూనియన్‌తో జరుగుతున్న చర్చలు, అంతర్జాతీయ వాణిజ్య విధానాల మార్పులు వంటి అంశాలపై పార్లమెంట్‌లో సవివర చర్చ అవసరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కారణంగా దేశ రైతాంగం, చిన్న వ్యాపారులు ప్రభావితమవుతారన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దిగుమతులపై సుంకాలు తగ్గించే ప్రతిపాదనల వల్ల దేశీయ ఉత్పత్తిదారులకు నష్టం వాటిల్లవచ్చని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలే తీసుకుంటున్నామని స్పష్టం చేస్తోంది. దేశాన్ని ప్రభావితం చేసే కీలక విధాన నిర్ణయాల్లో పార్లమెంట్‌ను విశ్వాసంలోకి తీసుకోవడం ప్రజాస్వామ్య పరిపాలనలో ముఖ్యమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరుపక్షాలు పరస్పర ఆరోపణలకు పరిమితం కాకుండా, ప్రజల సమస్యలపై సార్థక చర్చలకు వేదికగా పార్లమెంట్‌ను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. మొత్తంగా, బడ్జెట్ సమావేశాల తొలిదశ రాజ్యాంగపరమైన ప్రక్రియలతో ముగిసినప్పటికీ, దేశ ప్రజలు ఆశించిన స్థాయిలో విధాన చర్చలు జరగలేదన్న భావన వ్యక్తమవుతోంది. రెండో దశ సమావేశాల్లో అయినా ముఖ్యమైన జాతీయ, ఆర్థిక, విదేశాంగ అంశాలపై సమగ్ర చర్చలు జరిగేలా ప్రభుత్వం‌ఉప్రతిపక్షాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.



# దేశాభివృద్ధికి క్యాబినెట్ ‘మెగా‘ బూస్ట్

- రూ. 1.60 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఓకే!
- పీఎంఓ ఇకపై ‘సేవతీర్థ్’.. బ్రహ్మపుత్ర నది కింద భారీ అండర్ వాటర్ టన్నెల్
- తెలంగాణలో కొత్తగా 4 లైన్ల రహదారి..
- రైల్వే లైన్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్



**ఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేందర్‌మోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర క్యాబినెట్‌సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ. 1,60,504 కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పేరును ‘సేవతీర్థ్’గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రజల సేవకు అంకితభావాన్ని ప్రతిబింబించేలా ఈ మార్పు చేపట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈశాన్య భారత అభివృద్ధికి దోహదపడే కీలక నిర్ణయంగా అస్సాం రాష్ట్రంలో గోహుపూర్‌ఉనుమాలిఘర్ మధ్య బ్రహ్మపుత్ర నది కింద 34 కిలోమీటర్ల అండర్‌వాటర్ రోడ్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రైల్వే లైన్, నేషనల్ హైవే అవసరాలకు అనుగుణంగా నిర్మించనున్న ఈ టన్నెల్ ద్వారా సుమారు 250 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు, ప్రస్తుతం ఆరు గంటలు పట్టే ప్రయాణాన్ని కేవలం 20 నిమిషాల్లో పూర్తి చేసే వీలుంటుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అదేవిధంగా కసారాఉమన్మాడ్ మధ్య మూడో, నాలుగో రైల్వే లైన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఢిల్లీఉఅంబాల మధ్య అదనపు రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. బళ్లారిఉ హోస్పేట మధ్య రూ. 2,372 కోట్లతో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. తెలంగాణఉకర్ణాటక రాష్ట్రాల మధ్య రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచే దిశగా గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ వరకు రూ. 3,175 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం లభించింది. హైదరాబాద్‌ఉపనాజీ కారిడార్‌లో భాగంగా 80 కిలోమీటర్ల మేర కొత్త నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. దమాసియాఉబిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్‌లో నాలుగు లైన్ల నిర్మాణానికి రూ. 4,584 కోట్లు, గోతిఉత్రిమ్బక్‌ఉపాల్ఘర్ సెక్షన్ అభివృద్ధికి రూ. 3,320 కోట్లు కేటాయించారు. కేంద్ర క్యాబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాలతో దేశవ్యాప్తంగా రవాణా, రైల్వే, రహదారి మౌలిక సదుపాయాల రంగాలకు కొత్త ఊతం లభించనుందని కేంద్ర వర్గాలు పేర్కొన్నాయి.

# ‘అది నకిలీ సమావేశం’

రైతులతో రాహుల్ భేటీపై బీజేపీ విమర్శలు



**ఢిల్లీ, ఫిబ్రవరి14:** శుక్రవారం లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం ‘ఎక్స్‘ వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. ‘రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను‘ అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.



# హైవేపై దిగిన మోదీ విమానం

చైనా సరిహద్దులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈశాన్య భారతంలో ఏర్పాటైన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎఫ్)పై ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ (పీ–130జీ) ల్యాండ్ అయింది. ఈ ఫెసిలిటీ చైనా సరిహద్దుకు 300 కి.మీ దూరంలో ఉంది. ప్రధాని మోదీ దీన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాయుసేన ప్రత్యేక విన్యాసాలు ప్రదర్శించింది. ఈ ఫెసిలిటీ గురించి మోదీ ఇప్పటికే ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లలో కార్యకలాపాలు నిర్వహించలేని పరిస్థితి ఉంటే.. ఈ ఈఎల్ఎఫ్‌ను ఒక ప్రత్యామ్నాయంగా వాడతారు. దాంతో సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు వీలవుతుంది. టేకాఫ్, ల్యాండింగ్‌కు అనుకూలంగా దీనిని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి. చైనాతో సరిహద్దు వివాదాల వేళ దీన్ని ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

కొనసాగుతున్న గాలింపు చర్యలు

**బెంగళూరు, ఫిబ్రవరి 14:** అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# సుప్రీంకోర్టులో ‘డాక్టర్’ వాదన

## 19 ఏళ్ల యువకుడికి ఎంబీబీఎస్ సీటు ఖరారు!

**తన కేసును తానే వాదించి నెగ్గిన అథర్వ్..**

**‘పది నిమిషాల’ గడువుతో అద్భుతం**

**ఈడబ్ల్యూఎస్ కోటా అమలుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** అత్యున్నత న్యాయస్థానంలో ఉద్దండ పిండాల వంటి న్యాయవాదులు వాదనలు వినిపించే చోట, 19 ఏళ్ల ఓ యువకుడు అడుగుపెట్టాడు. ఎటువంటి న్యాయవాద అనుభవం లేకపోయినా, రాజ్యాంగ నిబంధనలను ఉటంకిస్తూ తన వాదనలతో ధర్మాసనాన్ని ముగ్ధులను చేశాడు. పది నిమిషాల పాటు తను కోరిన అదనపు సమయమే అతని జీవితాన్ని మలుపు తిప్పింది. ఆ యువకుడే మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌కు చెందిన అథర్వ్ చతుర్వేది.

### నీట్‌లో మెరిసినా దక్కని సీటు

లాయర్ మనోజ్ చతుర్వేది కుమారుడైన అథర్వ్‌కు డాక్టర్ కావాలనేది కల. నీట్ పరీక్షలో ఒకసారి కాదు, రెండుసార్లు ఉత్తీర్ణత సాధించాడు. 2025–26 సెషన్‌లో 530 మార్కులు సాధించినప్పటికీ, అతనికి ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సీటు దక్కలేదు. దీనికి కారణం మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోటాను అమలు చేయకపోవడమే. అర్హత ఉన్నా అడ్మిషన్ దక్కకపోవడంతో అథర్వ్ న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. మొదట జబల్‌పూర్ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఊరట లభించలేదు. దీంతో ఏమాత్రం వెనకడుగు వేయకుండా స్వయంగా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశాడు.

### సమయస్ఫూర్తి



విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు అథర్వ్ తన వాదనలు వినిపిస్తూ.. మరింత స్పష్టత కోసం “పది నిమిషాలు అదనంగా కావాలి“ అని కోరాడు. అథర్వ్ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు, ఆర్టికల్ 142 కింద తన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి అతనికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ విద్యాసంవత్సరంలోనే (2025–26) అథర్వ్‌కు ఎంబీబీఎస్ సీటు కేటాయించాలని నేషనల్ మెడికల్ కమిషన్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా, అథర్వ్‌పై న్యాయమూర్తులు ప్రశంసలు కురిపించారు. “నీవు డాక్టర్ కావాలనుకుంటున్నావా! లేక లాయరా?“ అని జబల్‌పూర్ హైకోర్టు న్యాయమూర్తి గతంలో జోక్ చేసేంతగా అథర్వ్ వాదనలు ఆకట్టుకున్నాయి. సుప్రీంకోర్టు సైతం అతని ధైర్యాన్ని, చట్టంపై ఉన్న అవగాహనను అభినందించింది.

# 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్

శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశపెట్టారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగుల పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ కేటాయింపులు:**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.27,719 కోట్లు, దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతుకి రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకారవేతనాలు రూ.3,836 కోట్లు, రూ.సమగ్ర శిక్ష 2,946 కోట్లు, రూ.ఉన్నత విద్య 2,566 కోట్లు కేటాయించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, మన బడి, మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1,232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత, క్రీడలకు రూ.438 కోట్లు, వీబీజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణం రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4,000 కోట్లు, జల్‌జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు కేటాయించారు.

**వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం-నీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, రూ.పోలవరం 6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు.

**మూలధన వ్యయం పెంపు**

మూలధన వ్యయాన్ని గత బడ్జెట్ కంటే ప్రభుత్వం పెంచింది. 2025-26 రివైజ్డ్ అంచనాల్లో మూలధన వ్యయం 39,497.56 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల్లో మూలధన వ్యయం రూ.53,915.38 కోట్లు పెంచింది. గత ఏడాది కంటే మూలధన వ్యయాన్ని రూ.14,417.82 కోట్ల మేర ప్రభుత్వం పెంచింది. మూలధన వ్యయం పెంచడం ద్వారా ఆస్తుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మూలధన వ్యయానికి ఎక్కువ కేటాయింపులు



జరపలేదని గత ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని మూలధన వ్యయం కేటాయింపుల విషయంలో నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాన్ని వివిధ సందర్భాల్లో కాగ్ తప్పు పట్టిందని పయ్యావుల వెల్లడించారు.

**పన్నుల ద్వారా ఆదాయం**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి రాక పన్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం ఉంది. రూపాయి పోక సంక్షేమం 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతంగా పేర్కొన్నారు.

**రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు**

రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.41,118.36 కోట్లు ఉండగా, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.22,002.50 కోట్లు ఉండనుంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు రూ.80,567.47 కోట్లు ఉంటే, 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.75,868.09 కోట్లు ఉండనుంది. న్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ 10 శాతం రానుంది. సంక్షేమం ద్వారా 17 శాతం, విద్య 11 శాతం, ఆర్థికం 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం 6 శాతం, జలవనరులు 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ 4 శాతం, విద్యుత్ రంగం 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు 18 శాతం జరుగనున్నాయి.

**ప్రజలకు తెలియాలనే ప్రస్తావించాం**

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్‌లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. 12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిపామన్నారు. సంప్రదింపుల ఫలితంగా ఏడాదికి రూ.327 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. మరో రూ.1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించాలని సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల్లో రూ.24,811 కోట్లు చెల్లింపులు జరిపామన్నారు. ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు వ్యయం చేశామన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం నిమిత్తం ఇప్పటి వరకు ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.3,797 కోట్ల మేర బదలాయించామన్నారు.

**స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు**

గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు పెట్టామని దీని ఫలితంగా కేంద్రం నుంచి నిధుల విడుదల మరింతగా పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్దరించడానికి తెచ్చిన వివిధ సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ.6,544 కోట్ల మేర నిధులను వినియోగిం చుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ.1,438 కోట్లు సాస్కి నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు. సంపద సృష్టిలో భాగంగా ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును మంత్రి పయ్యావుల ప్రతిపాదించారు. రూ.100 కోట్ల కార్పస్‌తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ వెల్త్ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులను ప్రభుత్వం పెట్టనుంది. ఈ మేరకు ఏపీ వెల్త్ ఫండ్‌లో భాగస్వాములు కావాల్సిందిగా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్టు బడ్జెట్‌లో వెల్లడించారు. వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది.

# ప్రజల రాజధాని 'అమరావతి'ని నిర్మించాలనే నిబద్ధతతో ప్రభుత్వం పనిచేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇది స్పష్టమైన నిదర్శనమని పయ్యావుల అన్నారు. ఇతర పట్టణాల్లోనూ ప్రాజెక్టులు: ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధికి మద్దతు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించే ప్రక్రియను ప్రారంభించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలను మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. అమృత్ 2.0 పథకం కింద 117 పట్టణ, స్థానిక సంస్థలలో మెత్తం 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అన్నారు. అదనంగా యూఐడీఎఫ్, ఏఐఐబీ సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులు కూడా పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నింటినీ 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పయ్యావుల కేశవ్ అన్నారు.

**25 లక్షల గృహాలు అందించడమే లక్ష్యం**

ఈ 2 ఏళ్ల వ్యవధిలో యూఐడీఎఫ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.4 వేల కోట్లను మంజూరు చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో ఆధునిక మెట్రో రైలు వ్యవస్థలో ప్రయాణించే కల త్వరలో సాకారం అవుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఎన్టీఆర్ నగర్స్ కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు 25 లక్షల గృహ పట్టాలు లేదా ఇళ్లను అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యమని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు.



**బడ్జెట్ కేటాయింపులు**

2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ శాఖలకు నిధులు కేటాయించారు. విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, అమరావతికి రూ.6,000 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు, పాఠశాల విద్యాశాఖకి రూ.32,308 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకి రూ.22,942 కోట్లు, పర్యావరణ అటవీశాఖకి రూ.714 కోట్లు కేటాయించారు. మున్సిపల్ శాఖకి రూ.14,539 కోట్లు, హోంశాఖకి రూ.9,165 కోట్లు, ఎక్సైజ్ శాఖకి రూ.500 కోట్లు, మౌలిక సదుపాయాల, పెట్టుబడుల శాఖకి రూ.1,283 కోట్లు, సమాచార సాంకేతిక శాఖకి రూ.536 కోట్లు, పౌరసరఫరాల శాఖకి రూ.3,821 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, ఎస్సీ సంక్షేమం రూ.20,644 కోట్లు, ఎస్టీ సంక్షేమం రూ.9,190 కోట్లు, బీసీ సంక్షేమం రూ.51,021 కోట్లు, మైనారిటీ సంక్షేమం రూ.6,090 కోట్లు, మహిళాశిశు సంక్షేమం రూ.4,582 కోట్లు, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ రూ.19,306 కోట్లు, కార్మిక శాఖకి రూ.735 కోట్లు కేటాయించారు.

**బడ్జెట్‌లో పది ప్రాధాన్యత అంశాలు**

రాయసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, నగర ఆర్థిక వ్యవస్థలు, వీబీ జీ రామ్ జీ, రాష్ట్ర సంపద నిధి, నేతలన్నలకు ఉచిత విద్యుత్, స్కూళ్లు, హాస్టళ్ల మౌలిక సదుపాయాలు, టీఆర్ఈడీ ఎస్ అమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, దివ్యాంగులకు ఉచిత బస్సు సర్వీస్, 3 వేల కొత్త పోలీస్ వాహనాలను పది ప్రాధాన్యత అంశాలుగా పయ్యావుల కేశవ్ ప్రకటించారు.

## సామాజిక వర్గాన్ని నమ్ముకున్న వైసీపీ...

**విశాఖపట్టణం :** ఏదైనా ఒక్కసారి చేస్తేనే వర్క్ అవుట్ అవుతుంది. పదే పదే అదే మాట అంటే ప్రజలు వినరు. తెలంగాణలో కెసిఆర్ ని తీసుకుందాం. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంట్తో ఎన్నికలకు వెళ్లి గెలిచారు. కానీ మూడోసారి మాత్రం సెంటిమెంట్ తగ్గించి.. జాతీయ భావాలతో వెళ్లారు. అయినా సరే అక్కడి ప్రజలు గుర్తించలేదు. ఏపీలో కూడా అటువంటి సీన్ ఉంది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో రకాల ప్రయోగాలు చేశారు. అందులో కులప్రయోగం ఒకటి. 2014లో కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని ప్రకటించారు చంద్రబాబు. ఆ ఒక్క అంశాన్ని పట్టుకొని ముద్రగడ పద్మనాభం పెద్ద ఉద్యమమే చేశారు. అది అంతిమంగా వైయస్సార్ కాంగ్రె[illegible]ర్టీకి లాభం చేకూర్చింది. కానీ అదే ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాన్ని వదిలేశారు. అదే ముద్రగడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినా మొన్నటి ఎన్నికల్లో కాపులు ఇటువైపు చూడలేదు. కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లారు ముద్రగడ పద్మనాభం. 2016 జనవరి 31న తుని కేంద్రంగా ముద్రగడ నేతృత్వంలో కాపు గర్జన సభ ఏర్పాటు చేశారు. చివరకు ఆ ఉద్యమం రైలు తగలబెట్టే వరకు వచ్చింది. ముద్రగడపై కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా తీసుకున్న కొన్ని రకాల నిర్ణయాలు కాపులను ఆకర్షించాయి. నాడు ముద్రగడపై తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన కేసులను కాపు కులం పై జరిగిన దాడిగా చిత్రీకరించడంలో జగన్మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారు. తద్వారా అప్పట్లో టిడిపి పొలిటికల్ గా భారీ డ్యామేజ్ కు గురైంది.అయితే తాజాగా అంబటి రాంబాబు అరెస్టు ఎపిసోడ్ ను కాపులపై జరుగుతున్న దాడిగా చిత్రీకరించేందుకు మరోసారి ప్రయత్నాలు మొదలుపెట్టారు.

## 16న అమరావతికి బిల్ గేట్స్

-మొదటిపేజీ తరువాయి

నాలుగేళ్లలోనే అక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయని చంద్రబాబు వివరించారు. సినీ హీరోగా బిజీగా ఉంటూ బాలకృష్ణ చెన్నైలో ఉంటే తాను 4ఏళ్లు అదే ఇంటిలో ఉన్నానని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో అక్కడికి సమీపంలో తన ఇల్లు పూర్తయ్యాక అప్పుడు అక్కడికి మారానన్నారు. అమరావతి అభివృద్ధిలోనూ ఇలాంటి గణనీయ మార్పులే ఉంటాయని స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబుతో కీలక భేటీ!**

బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. మొదట ఈ పర్యటన ఈనెల 18వ తేదీన ఉంటుందని అందరు భావించినా 2రోజుల ముందుగానే ఆయన రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ పర్యటన రాష్ట్రంలో ఒక్క రోజే ఉంటుందా? లేక రెండు రోజులు? ఉంటారా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో భాగంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమీక్షలో పాల్గొంటారని సమాచారం. రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలకు ఏఐ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇప్పటికే ఓ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. అదేవిధంగా అత్యుత్తమ సాంకేతికత ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ప్రాజెక్టును కూడా చేపట్టింది. అంతేగాక బిల్ గేట్స్ ఫౌండేషన్ చేయూతతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేయనుంది.

ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇలాంటి విషయాలతో పాటు మరికొన్నివాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చిస్తారని సమాచారం. అలాగే రాజధాని అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ పెట్టే పెట్టుబడులపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీన ఢిల్లీలో జరిగే ఏఐ సమిట్‌లో బిల్ గేట్స్ పాల్గొంటారు. సీఎం చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరవుతారు.

**అమరావతిలో భారీ క్వాంటమ్ కంప్యూటర్**

ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి టెక్నాలజీలో సరికొత్త గుర్తింపుని తీసుకొచ్చేందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4 వేల చ.అ. విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు!

-మొదటిపేజీ తరువాయి

ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది.

**కీలక ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు**

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

**169 గ్రూప్-1 పోస్టులకు 2018లో నోటిఫికేషన్**

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యూషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

**అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే**

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకులోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు.

**అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు**

ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. అప్పీళ్లలో ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## కొరకరాని కొయ్యగా విష్ణుకుమార్ రాజు

**విశాఖపట్టణం :** కూటమి ప్రభుత్వంలో విశాఖ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కొరకరాని కొయ్యగా మారారు. ఆయన వ్యాఖ్యలు ప్రభుత్వంతో పాటు కూటమిని కూడా ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. వరసగా ఆయన ప్రభుత్వానికి, కూటమికి వ్యతిరేకంగా చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయి. విష్ణుకుమార్ రాజు రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో బీజేపీ నుంచి గెలిచిన విష్ణుకుమార్ రాజు 2024 అంటే పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికయ్యారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆయన రూటు మారింది. గతంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడిన విష్ణుకుమార్ రాజు ఇప్పుడు అధికార పక్షంలో ఉంటూ కూడా తాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.విష్ణుకుమార్ రాజు కొంత ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉన్నందున ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారన్నకామెంట్స్ కూడా ఎక్కువగా వినపడుతున్నాయి. ఇటీవల రుషికొండ ప్యాలెస్ పై మంత్రి వర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయాన్ని విష్ణుకుమార్ రాజు తప్పు పట్టారు. దానిని స్టార్ హోటల్ కు ఇస్తే సామాన్యులకు ఎలా ప్రవేశం దొరకుతుందని ఆయన సూటిగానే ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారు. తర్వాత భోగాపురం ఎయిర్ పోర్టు లో ట్రయల్ రన్ పూర్తయిన సందర్భంగా కూడా విష్ణుకుమార్ రాజు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే కంటే విశాఖ నుంచి విజయవాడకు వందేభార్ రైలులో వెళితే సమయం ఆదాఅవుతుందని చెప్పి ఇబ్బందిలోకి నెట్టారు. రైల్వే మంత్రికి విశాఖ నుంచి విజయవాడకు వందే భారత్ రైళ్లు వేయాలని తాను కోరతానని విష్ణుకుమార్ రాజు చెప్పారు.ఇక గూగుల్ డేటా సెంటర్ పై కూడా ఆయన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలకలం రేపాయి. గూగుల్ డేటా సెంటర్ వస్తే విశాఖ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, పర్యావరణం దెబ్బతింటుందన్న ఆందోళలనను విష్ణుకుమార్

## బడా గణేష్ ఎదురు గా ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్ లో అరకొరసౌకార్యాలు.....

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 14(సమయం న్యూస్ ) :** ఖైరతాబాద్ లో బడాగణేష్ కు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్ లో అరకొర సౌకర్యాలు ఉన్నాయని అటు ఉద్యోగులు, ఇటు వెల్నెస్ సెంటర్ ఆదినంలోని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నలు మూలల నుంచి వచ్చేవారంతా కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులకు గురికావాల్సివస్తోంది. అధికారులు, మారిన, ప్రభుత్వాలు మారిన హాస్పిటల్ స్తితి, గతి మారడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు, ఐదు, అంతస్తులున్నా ఏం ప్రయోజనం అంటున్నారు. బెడ్స్, ఎక్యూమెంట్స్, తదితర వంటివి లేవశీటున్నారు. చూడ డానికి తప్ప ఎందుకు పనికి రాదని వారు విచారకరం అ శీ టున్నారు. గతంలో అప్పటి ముఖ్యమశీ త్రి నల్లారి కిరణ్కుమార్ రెడ్డి, మంత్రిగా ఉన్నటు వశీటి దానం నాగేందర్ ఇక్కడి హాస్పిటల్ ను ప్రారంభించిన అశీషాన్ని వారు గుర్తుచేస్తున్నారు.ఇప్పటికైనా సం బంధిత అధికారులు, ప్రజాప్రతినిదులు, ప్రభుత్వం వారంతా సమన్వయం తో అన్ని రంగా లలో అభివృద్ధికి కృషి చే యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పార్కుల్లో పచ్చదనం ఏది? అంత బీడు భూమే..

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 (సమయం న్యూస్ ) :** ఖైరతాబాద్ నియోజకవర్గం పరిది లోని పలు పార్కు లలో ఎక్కడ చూసినా పచ్చదనం లేక బీడుభూములు గా ఉండటం శోచనీయమని స్థానికంగా ప్రజలు పేర్కొశీటు న్నారు. పార్కులలో మొక్కుబడిగా మొక్కలు నాటడం కొద్దిరోజు లకు వాటిని. మర్చిపోవడం షరా మామూ లై పోయిశీది. ప్రదానంగా లైబ్రరీ సమీపం లోని పార్కు, మారుతినగర్లోని పార్కు, ఆనశీద్ నగర్ ర్లోని పార్కుహైమాక్సు కు ఎదురు గా ఉన్న పార్కు తదితర వంటి పార్కులు స్థాని కంగా ప్రజలకు ఎలాంటి ఉపయోగ కరంగా లేవని విమర్శలు గుప్పిస్తున్నారు. వాటి ఆలనా, పాలన చూసే వారు కరువయ్యారని వారు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటి కైనా పార్కులను అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

## రాహుల్ ప్రియాంక గాంధీ సేన సమావేశం

- భవిష్యత్ కార్యాచరణ పై పలు తీర్మానాలు
- రాహుల్ గాంధీ ను ప్రధాని చేయడమే లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఫయ్యాజ్ ప్రకటన



**ఖమ్మం , ( హైదరాబాద్ ) ఫిబ్రవరి 14 :( సమయం న్యూస్ )** రాహుల్ ప్రియాంక గాంధీ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం హైదరాబాద్ లోని గాంధీ భవనం లో జరిగిందని , ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ పై పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు , అదేవిధంగా రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం గా తమ నాయకులు , కార్యకర్తలు పనిచేస్తారని రాహుల్ ప్రియాంక గాంధీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఫయ్యాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ ముజమిల్ షరీఫ్ , జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ బాబా భాయ్ ,రాహుల్ ప్రియాంక గాంధీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు బాబా , మహమ్మద్ జావిద్ , రాజేష్ , సిద్ధికి , ఇష్రత్ పర్వీన్ , ఇఫత్ పర్వీన్, సీమ ఫిర్దోస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రెండో వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్

- అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నందినగర్, ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ నుంచి కౌన్సిలర్ గా గెలిచిన ఆర్ వాణిశ్రీ మధు సుధన్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు( కేటీఆర్ ) హైదరాబాద్ లోని వారి నివాసంలో అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఇంచార్జ్ గట్టు రామచంద్ర రావు,ఆర్ రాహుల్ యాదవ్, ఆర్ శ్రీమాన్ రావు యాదవ్, కొడంగల్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, బొంరాస్ పేట్ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, దవుల్తాబాద్ మాజీ జడ్పీటీసీ మైపాల్ ముదిరాజ్, దౌల్తాబాద్ మాజీ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, కొడంగల్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన భీములు, రాఘవేందర్ రెడ్, ఎం శేఖర్, హోటల్ చిన్నయ్య, హన్మంత్ హస్నాబాద్,శివరాజ్ హస్నాబాద్,కిషన్ నాయక్, రాజశేఖర్, రమేష్ నాయక్, ఆవుసుల పరమేష్,శేఖర్,మాఫీ వెంకటయ్య,బాల్ రెడ్డి, వేణు,బండి గోపాల్, రాకేష్,చిన్న,రెండవ వార్డ్ కార్యకర్తలు యువకులు పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన సీఎం కప్ జిల్లా పోటీలు

కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది రెండు రోజులపాటు జరిగిన ఈ క్రీడా పోటీలు అంబేద్కర్ స్టేడియం మరియు స్పోర్ట్స్ స్కూల్లో వివిధ క్రీడాంశాలు నిర్వహించారు గెలుపొందిన విజేతలకు ట్రోఫీతో పాటు పథకాలు ఇవ్వడం జరిగింది జిల్లా స్థాయిలో జరిగిన టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారు హ్యాండ్ బాల్ మొదటి స్థానం బాలుర విభాగం రామడుగు మండలము కబడ్డీ మహిళా విభాగంలో కరీంనగర్కు మొదటి స్థానం లభించింది మరియు కోకో మొదటి స్థానం మహిళా విభాగం నుండి చొప్పదండి కవసం చేసుకుంది జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ఈనెల 17 నుండి 23 వరకు వివిధ జిల్లాలో జరిగే టోర్నమెంట్లో పాల్గొంటారు కరీంనగర్ జిల్లాను రాష్ట్రస్థాయి పోటీలలో అగ్రగామిగా నిలవాలని డివైస్ ఓ బి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఇందులో టీఎస్ పేట సంఘం జిల్లా అధ్యక్షులు బాబు శ్రీనివాస్ కార్యదర్శి టీజీపేట జిల్లా అధ్యక్షులు అంతటి శంకరయ్య కార్యదర్శి చిరుత శ్రీనివాస్ వివిధ క్రీడా సంఘాల బాధ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లలో మోసం చేసినా...

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల ఘన విజయం

- బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక.



**హైదరాబాద్, ఫిబ్రవరి 14(సమయం న్యూస్) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, “బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు” అని మండిపడ్డారు.తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం” అని అన్నారు.ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం” అని గుజ్జ సత్యం హెచ్చరించారు.“రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం” అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు” అని అన్నారు.బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, “బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి” అన్నారు.“బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు.బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ“బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది” అని హెచ్చరించారు.ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ “ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు” అని అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్

# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

- జిల్లా ఎస్పీ: డాక్టర్.వినీత్ ఐపీఎస్.
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**నారాయణపేట, ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.



## నేడు కొడంగల్ లో బంజారా భవన్ సేవా ఘాడ్ దగ్గర సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలు

**కొడంగల్ మున్సిపల్,(మం)ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణ శివారులోని భంజారా భవన్ సేవా ఘాడ్ లో దగ్గర సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా ఆదివారం రోజున బొంరాస్ పేట్ , దౌల్తాబాద్, దుద్యాల, కొడంగల్, కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండు మాల్ మండల బంజారా సోదరులకు అందరికీ ఆహ్వానం బంజారా సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సేవలాల్ మహారాజ్ అధ్యక్షులు శంకర్ నాయక్, గౌరవ అధ్యక్షులు తార్య పవర్, మాజీ అధ్యక్షులు దేశ్యా నాయక్, మాజీ అధ్యక్షులు టిటి రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, సేవాలాల్ ప్రచార కమిటీ అధ్యక్షులు నెహ్రూ నాయక్, పాండు నాయక్ కొడంగల్ ప్రధాన కార్యదర్శి, తర్యా నాయక్ కొడంగల్ ఎస్టి అధ్యక్షులు, నర్సింగ్ నాయక్ టీచర్, డీలర్ శంకర్ నాయక్, మోహన్ నాయక్ ప్రధాన కార్యదర్శి దౌల్తాబాద్, సొమ్య నాయక్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



హైదరాబాద్ పెద్ద అంబర్ పేట్ ఎ=జ కన్వెన్షన్ లో కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ నరసింహ రెడ్డి గారి మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు





## హైదరాబాద్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి14( సమయ్దం న్యూస్) :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు అనగా ఫిబ్రవరి 14, 2026న హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులపై వివరణాత్మక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్ ఆర్ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఉన్నారు.శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లో రూ. 327.27 కోట్ల వ్యయంతో చేపట్టిన అమృత్ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను వివరంగా పరిశీలించారు. డివిజనల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాబోయే స్టేషన్ అభివృద్ధి ప్రణాళికల గురించి జనరల్ మేనేజర్‌కు దృష్టికి తీసుకొనివచ్చారు . ఆయన పునరాభివృద్ధి పనులు కొనసాగుతున్న ప్రదేశంలో పనులను సమీక్షించారు. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి రైలు వినియోగదారుల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న వసతులు మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడానికి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రధాన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనుల జరుగుతున్న సమయంలో ప్రయాణీకుల అసౌకర్యాన్ని తగ్గించడానికి అనుసరించాల్సిన సమగ్ర చర్యలపై జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు ఆదేశించారు. తరువాత, శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న క్యారేజ్ మెయింటెనెన్స్ డిపోను కూడా పరిశీలించారు. డిపో లోని పని తీరు గురించి మరియు సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులు/సిబ్బందితో కూడా ఆయన సంభాషించారు మరియు పని చేస్తున్నప్పుడు అనుసరిస్తున్న భద్రతా చర్యలను అడిగి తెలుసుకున్నారు.

# జాతర వెలుగుల్లో శివాలయాలు

- రాయపోల్ మండలంలో మహాశివరాత్రి మహోత్సవ వైభవం
- రామారం,మంతూరు గ్రామాల్లో మూడు రోజుల పూజా కార్యక్రమాలు.
- భక్తి పారవశ్యంలో గ్రామాలు...
- శివనామస్మరణతో మారుమోగుతున్న వీధులు.



**రాయపోల్, ఫిబ్రవరి 14:**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాయపోల్ మండలం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది.ప్రతి వీధి,ప్రతి గుడి విద్యుత్తు దీపాలతో వెలుగొందుతూ,భక్తుల రాకపోకలతో జాతర వాతావరణాన్ని తలపిస్తోంది. శివనామస్మరణతో మారుమోగుతున్న గ్రామాలు కైలాసాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా రామారం, మంతూరు తదితర గ్రామాల్లోని శివాలయాలు ఉత్సవ శోభను సంతరించుకుని భక్తులను ఆహ్వానిస్తున్నాయి.

**రామారం మహాదేవుని సన్నిధిలో భక్తి సందడి**

రామారం మహాదేవుని ఆలయం మూడు రోజుల పాటు వైభవోత్సవాలకు వేదికగా నిలవనుంది. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా పంచామృత రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో గ్రామమంతా భక్తి జ్యోతులు పరచనున్నారు.సోమవారం ఉదయం రుద్రహోమం నిర్వహించి, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా,ఘనంగా జరపనున్నారు. మంగళవారం రథోత్సవంతో స్వామివారిని గ్రామ వీధుల్లో విహరింపజేసి మహోత్సవాలకు ముగింపు పలుకనున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్,సర్పంచ్, పాలకవర్గ సభ్యులు భక్తు లు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృప పొందాలని కోరారు.

**మంతూరులో మల్లన్న గుట్టపై కళ్యాణోత్సవం**



మంతూరు గ్రామంలోని మల్లన్న గుట్ట ఆలయం వద్ద ఇప్పటికే భక్తుల రద్దీ పెరిగింది.శనివారం హోమ కార్యక్రమాలు నిర్వహించగా, ఆదివారం ఉదయం అభిషేకం ,సాయంత్రం మల్లన్న కళ్యాణం నిర్వహిం చనున్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుట్టపై నుంచి వినిపిస్తున్న శివనామస్మరణలు గ్రామానికే ఆధ్యాత్మిక వాతావరణాన్ని తెచ్చిపెట్టాయి.

**రాయపోల్‌లో శ్రీ ఉమా పార్థీవేశ్వరుని కళ్యాణ మహోత్సవం**



రాయపోల్ మండల కేంద్రంలోని శ్రీ ఉమా పార్థీవేశ్వర ఆలయం లో మహాశివరాత్రి వేళ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, బిల్వార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి.సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అలంకరణలు, మంగళహారతులతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.మొత్తానికి మహాశివరాత్రి వేళ రాయపోల్ మండలం అంతా శివమయం అయింది. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు ఉపవాస దీక్షలతో, జాగరణలతో శివారాధనలో నిమగ్నమై ఉన్నారు.గ్రామాలన్నీ దేవాలయాల్లా మారి, దేవాలయాలు కైలాసంలా వెలుగొందుతున్నాయి.

# బీసీలకు 70 మున్సిపల్ చైర్మన్లు,4 మేయర్లు ఇవ్వాలి

- రాజకీయ పార్టీలను డిమాండ్ చేసిన బీసీ పొలిటికల్ ఫ్రంట్.



**హైదరాబాద్, ఫిబ్రవరి 14(సమయం న్యూస్):**బీసీలకు 116 మున్సిపల్ లో 70 చైర్మన్ పదవులు, 7 కార్పొరేషన్ల లో 4 మేయర్ స్థానాలు కేటాయించాలి బీపిఎఫ్ డిమాండ్ చేసారు.బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ...మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ఓట్లు వేసి గెలిపించిన బహుజనుకు అభినందనలు తెలిపారు. 70 మున్సిపల్ చైర్మన్ పదవులను,4 నాలుగు మేయర్ స్థానాలు బిసిలకు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం కాంగ్రెస్ పార్టీ, 53 శాతం బి.అర్. ఎస్ పార్టీ 49 శాతం బిజెపి పార్టీలు ఇచ్చాయి. రిజర్వేషన్ల పరంగా 31శాతం బీసీలకు అవకాశం వచ్చినప్పటికీ 48 శాతం జనరల్ స్థానాలలో దోపిడి ఆధిపత్య కులాలతో పోటీ పడి అత్యధికంగా జనరల్ స్థానాలలో బీసీలు గెలుపొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలు మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకుంటున్న సందర్భంగా 60 మున్సిపల్ చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని, బి ఆర్.ఎస్ పార్టీ 13 మున్సిపల్ చైర్మన్ స్థానాలలో 10 చైర్మన్ పదవులు బిసిలకు ఇవ్వాలని లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు.7 కార్పొరేషన్ లలో కాంగ్రెస్ పార్టీకి 5 మేయర్ స్థానాలలో 3 బీసీలకు మేయర్ పదవులు ఇవ్వాలని, బీజేపీ పార్టీ కరీంనగర్ మేయర్ స్థానాన్ని బిసిలకు కేటాయించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ మీరు బీసీ పక్షపాతివే అయితే బీసీలకు మేయర్ పదవి ఇచ్చి నీ చిత్త శుద్ధిని చాటుకోవాలన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల, బీసీ బడ్జెట్ పట్ల, మంత్రి పదవులు,నామినేటెడ్ పదవులలో తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బిసి బిల్లు 9వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీ బిల్లులను అడ్డుకుంటుందని లేకుంటే బిసి బిల్లు విషయం లో దేశంలో తెలంగాణ రోల్ మాడల్ అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో బిసిల పట్ల మీకుందే చిత్త శుద్ధి చూపెట్టడానికి ఇదే మంచి అవకాశమని,ఇప్పుడు ఎన్ని మున్సిపల్ చైర్మన్ పదవులు, ఎన్ని మేయర్ పదవులు ఇచ్చిన,బిజెపి పార్టీ కానీ బిఅర్ఎస్ పార్టీ కానీ కమ్యూనిస్టు పార్టీలు ఏ పార్టీ అడ్డురాదని ఇప్పుడు మీ చిత్త శుద్ధి నిరూపించుకోవాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు బీసీ పొలిటికల్ ఫ్రంట్ తరుపున విజ్ఞప్తి చేశారు.అలా కాకుండా కాంపెయిన్ పేరుతో 3, 4 స్థానాలలో గెలిచిన అగ్ర వర్ణ ఆధిపత్య దోపిడి వర్గాలకు గెలుపు గుర్రాల పేరుతో ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెడితే రాబోయే ఎన్నికల్లో మీ పార్టీలకు గ్రామాల్లో చావు డప్పు కొట్టుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్స్ , బైరు శేఖర్, అయిలి వెంకన్న గౌడ్ , యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నాగభూషణం, హైద్రాబాద్ అధ్యక్షులు దామోదర్,శ్రీకాంత్ గౌడ్,శ్రీను, నరేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# భయపడకుండా చదవండి ఉత్తమ మార్కులు సాధించండి

- పాఠశాల భవనాన్ని త్వరగా నాణ్యతగా పూర్తి చేయండి

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి14( సమయం న్యూస్).** :అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ మండలం రామిరెడ్డిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు వచ్చిన ఎమ్మెల్యేలు జరుగుచున్న పరీక్షలకు ఏ విధంగా సిద్ధమవాలో వారికి తరగతి గదిలో కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది భయపడకుండా చదవడం అన్ని సబ్జెక్టులో పట్టు సాధించడం సందేహాలు ఉంటే ఉపాధ్యాయునులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని పరీక్షల్లో భయపడకుండా వ్రాయాలని విద్యార్థినిలకు సూచించడం జరిగింది. మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జడ్చర్ల మండలం లో ఉదండాపూర్ వల్లూరు భూ నిర్వాసితుల కోసం ఒకే చోట నిర్మిస్తున్న +o2 అంతస్తుల భవనాలు ప్రాథమిక పాఠశాల, ఉన్నత ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించడం జరిగింది నిర్మాణానికి సంబంధించిన ఏజెన్సీ వారిని నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందిఇందుకోసం 7 కోట్ల 55 లక్షల తో నిర్మిస్తున్న భవనాన్ని నిర్మాణ ని పర్యవేక్షణ చేయాలని సంబంధిత ఈ డబ్ల్యు ఐ డి సి అధికారులకు ఆదేశించడం జరిగింది





# మరమ్మతులు, లీకేజీలు పూర్తి.. నీటి సరఫరా పునరుద్ధరాణ

- రికార్డు స్థాయిలో 36 గంటల్లో మరమ్మతులు పూర్తి
- అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి14(సమయం న్యూస్).:** హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 లోని కలాబ్ గూర్, పటాన్‌చెరులో పాతబడిన హెచ్‌టి (హై టెన్షన్) ఎలక్ట్రికల్ ప్యానెల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో కొత్త ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసారు. అలాగే అమీన్‌పూర్ ఎక్స్‌రోడ్ నుండి మాదీనగూడ వరకు పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీలను అరికట్టి, అవసరమైన చోట్ల ఎంఎస్ బ్యారెల్స్‌ను మార్పిడి చేస్తూ మరమ్మతు పనులు పూర్తిచేసారు. ఈ పనులు చేపట్టడానికి మైక్రో లెవెల్ ప్లానింగ్ అమలు చేశారు. తగిన యంత్రాలు, కార్మికుల సాయంతో జలమండలి అధికారులు, సిబ్బంది రికార్డు స్థాయిలో 36 గంటల్లో పూర్తి చేశారు.మొదటగా కలబ్‌గూర్ నుంచి 'రా వాటర్' కూడా ఉదయం 10.30 గంటలకు సరఫరా చేయడం ప్రారంభించారు. ఫిల్టరేషన్ తర్వాత సాయంత్రం 6 గంటల సమయంలో పటాన్‌చెరుకు మంజీరా జలాలు చేరాయి. అక్కడి నుంచి హైదర్ నగర్ వరకు నీటి సరఫరా పునరుద్ధరిస్తారు. లీకేజీ మరమ్మతులు రికార్డు స్థాయిలో 4 గంటల ముందే పూర్తి చేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎండీ అశోక్ రెడ్డి అభినందించారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఓఎంఐఎఫ్ టైలారింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్ కె. నారాయణ





**కోయిల్కొండ మండలం, ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొయిల్కొండ మండల కేంద్రములొ ఓ ఎం ఐ ఎఫ్ నుంచి నడుస్తున్న టైలారింగ్ సెంటర్ నీ జిల్లా కోఆర్డినేటర్. కె నారాయణ శనివారం సందర్శించి మహిళలు ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి అవకాశాలు కలిగివుండాలనే ఉద్దేశంతో కోయిల్కొండలో ఫ్రీ గా టైలరింగ్ సెంటర్ నీ ఏర్పాటుచేసి దాదాపు 30 మందికి శిక్షణ ఇస్తున్నాము ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పతాకాలపై అవగహన కలిగి ఉండాలి అని మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృధి చెందాలని ఇతరుల మీద ఆధారపడకుండా చేతిలో పని ఉంటే ఎక్కడైనా పని చేసుకోవచ్చు కుటుంబాన్ని పోషించుకోవచ్చు పిల్లలకి మంచి విద్యని అందించవచు అందుకే ప్రతి మహిళ ముందుకొచ్చి ఉపాధి అవకాశాలు సద్వినియొగం చేసుకొవాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఓ ఎం ఐ ఎఫ్ (హెఎఅట) మండల కోఆర్డినేటర్. కృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు నాగమణి,పద్మా,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాదులో ఇదే ఫలితం పునరావృతం

- దానం నాగేందర్

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 (సమయం న్యూస్) :**మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పాలనపై విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించారని ఇదే తరహాలో రాబోయే గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుచుకుంటుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు దానం నాగేందర్ ధీమా అన్నారు, శనివారం ఉదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని ప్రచారం చేసిన వారందరి కళ్ళు తెరిపించేలా ప్రజలు రిజల్ట్ ఇచ్చారన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల ప్రజల సానుకూలంగా ఉన్నారని తెలిపారు, గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తుందన్నారు, హైదరాబాదును విశ్వనగారంగా అభివృద్ధి చేస్తూనే రాజకీయాల కతీతంగా పేద ప్రజలు, కార్మికులు, మురికివాడల అభివృద్ధి చిన్న తరహా వ్యాపారు ల సంక్షేమం అట్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు,

# రంజాన్ మాసంలో ఎంపీటీసీ, జెడ్పిటిసీ ఎన్నికలు జరిపితే ముస్లిమ్స్ లకు ఇబ్బంది కలుగుతుంది

- కొడంగల్ మైనారిటీ నాయకులు ఎస్.ఎం. గౌసన్,



**కొడంగల్,మున్సిపల్, ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** ఈ నెల 18 నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా నెల రోజుల పాటు ముస్లింలు (రోజాలు) ఉపవాస దీక్షలు చేపడతారు. అయితే ముఖ్యమంత్రి (సీఎం) రేవంత్ రెడ్డి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో రంజాన్ (రోజా) ఉపవాసాలు ఉన్నందున ముస్లిమ్స్ లకు ఇబ్బంది కలుగుతుందని కొడంగల్ మైనారిటీ నాయకులు ఎస్.ఎం గౌసన్ అన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఎన్నికలను రంజాన్ పండగ అనంతరం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని వారు కోరారు.

# చోరీకి పాల్పడిన అనుమానితుల ఫోటోలను విడుదల చేసిన ధర్మసాగర్ పోలీసులు

**కరుణాపురం ఫిబ్రవరి14( సమయం న్యూస్):** ధర్మసాగర్ పరిధిలోని కరుణాపురం చర్చిలో ప్రార్థనలు అనంతరం హనుమకొండ భీమారం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీనెఅ గుర్రైంది. దీంతో ఫిర్యాదు అందుకున్న ధర్మసాగర్ పోలీసులు, దర్యాప్తు అనంతరం ఈ చోరీకి పాల్పడిన ఇద్దరు అనుమానిత మహిళలకు సంబంధించి విడుదల చేశారు. ఎవరైనా ఈ మహిళలను గుర్తిస్తే 8712685127 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ తెలిపారు.

# తమ చైర్మన్ అభ్యర్థి ఓడిపోవడంతో...! స్వతంత్రుల్లో ఒకరికి చైర్మన్ పదవి అంటూ కాంగ్రెస్ ఆఫర్...!!!

**కుమార్తె కు పట్టం కట్టడం కోసం పట్టుదలగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రయత్నాలు..!!**

**ఊపిరి బిగపట్టిన ఉత్కంఠ....**

**మహబూబాబాద్ ఫిబ్రవరి14( సమయం న్యూస్) :** మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో చైర్మన్ ఎంపికలో స్వతంత్రులు కీలకంగా మారారు.

**మ్యాజిక్ ఫిగర్ 19...!!!** 36 కౌన్సిలర్ స్థానాలు ఉన్న మహబూబాబాద్ మున్సిపాలిటీలో.. మ్యాజిక్ ఫిగర్ 19 కి అన్ని పార్టీలు దూరంగానే ఉన్నాయి. దీంతో రాజకీయ వ్యూహప్రతివ్యూహాలు ప్రారంభం అయ్యాయి. ఎవరు ఎటో తేల్చుకునేందుకు ఇరు ప్రధానపార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కాంగ్రెస్ 13 వార్డుల్లో గెలుపొందగా సిపిఎం మూడు చోట్ల గెలుపొందింది సిపిఎం మద్దతుతో బలం 16కి చేరింది.. బీఆర్ఎస్ 11 స్థానాల్లో గెలుపొందగా సిపిఐ 03 చోట్ల గెలిచింది వీరి మద్దతుతో బిఆర్ఎస్ బలం14 స్థానాలకు చేరింది.. బీజేపీ మద్దతు కాంగ్రెస్ కు కాకుండా బిఆర్ఎస్ లభించే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో విజేతలుగా నిలిచిన ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగింది... కాంగ్రెస్ నుండి చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న బాలు చౌహాన్ ఓడిపోవడంతో స్వతంత్రుల్లో ఒకరికి చైర్మన్ పదవి ఇస్తామంటూ అధికార పార్టీ ఆఫర్ చేసినట్లు సమాచారం...!!! అదే సమయంలో బీఆర్ఎస్ కూడా తాము అధికారం దక్కించుకునేందుకు స్వతంత్రులతో భారీ స్థాయిలో మంతనాలు కొనసాగిస్తోంది.

**కూతురు కోసం...!!** మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమార్తె తేజస్విని 20వ వార్డు నుంచి గెలవడంతో, ఆమెను చైర్ పర్సన్ కుర్చీలో కూర్చోబెట్టాలన్న పట్టుదలతో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పావులు కదుపుతున్నారు. అసలే మొండిఘటంగా పేరున్న శంకర్ నాయక్ ఎలా అయితే అలా...!! ఏ..మార్గంలో అయితే ఆ..మార్గంలో ఎటువంటి రాజీ లేకుండా, ఏ.. చిన్న అవకాశాన్ని వదులుకోకుండా శతవిధాలా చక్రంతిప్పుతున్నట్లు తెలుస్తోంది...

**ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా కీలకమే..!** మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో ఓట్లు ఇరు పార్టీలకు కీలకంగా మారనున్నాయి. అధికార పార్టీకి ఎమ్మెల్యే మురళినాయక్,ఎంపీ బలరాంనాయక్ బలం ఉండగా... బీఆర్ఎస్ కు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఓట్లు ఉన్నాయి. ఇరు పార్టీలకు చెరి రెండు ఓట్లు ఉండడం, మహబూబాబాద్, కేసముద్రం రెండు మున్సిపాలిటీల్లోను వీరి ఓట్లే కీలకం కావడంతో అంచనాలు మరింత జటిలంగా మారాయి. కేసముద్రంలో 16 స్థానాలకు గాను చెరి ఎనిమిది స్థానాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ గెలుచుకుంది., మహబూబాబాద్ లోనూ హోరాహోరీగా పలితాలు వెలువడ్డాయి.. దీంతో చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఈ..నలుగురు ఎవరు ఎక్కడ ఓటు వినియోగించుకుంటారో నన్ను డైలమా నెలకొంది.

**ఎక్స్ అఫీషియో ఓట్లు కూడా తుది ఫలితాన్ని నిర్ణయించే అంశంగా మారే పరిస్థితి లేకపోలేదు..** ఏది ఏమైనా ఈనెల 16వ తేదీవరకు మహబూబాబాద్ నియోజకవర్గంలో రాజకీయం రగులుతున్న జ్వాలగా సెగలు కక్కుతూనే ఉండవచ్చనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి...

## కాంగ్రెస్ లోకి కాట...!!



మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన కాట భాస్కర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు....!! మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమామురళీనాయక్ తదితరులు ఉన్నారు..

## పకృతి వ్యవసాయం పర్యవేక్షణకు ఔట్ సోర్సెస్ ద్వారా ఆహ్వానం.

**హైదరాబాద్ ఫిబ్రవరి14( సమయం న్యూస్).:** వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం తెలియజేయునది ఏమనగా --భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయబడుతున్న జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోంది.ఈ పథకం అమలుపై పర్యవేక్షణ నిర్వహించుటకుఒక (01) ప్రాజెక్ట్ ఆఫీసర్,మరియు ఒక (01) అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లుపదవులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుటకు నిర్ణయించడమైనది.అందువల్ల, అర్హత గల అభ్యర్థులను అందించగల ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు పై పేర్కొన్న పదవుల కోసం అవసరమైన సిబ్బందిని ప్రొవైడ్ చేయవలసిందిగా కోరడమైనది.ఈ నియామకాలకు సంబంధించిన అర్హతలు, జీతభత్యాలు మరియు ఇతర నియమ నిబంధనల వివరాల కోసం వ్యవసాయ శాఖ డైరెక్టర్ గారి సంప్రదించగలరు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తికి తీవ్రగాయాలు ఆసుపత్రికి తరలింపు..

- కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం- బొంరస్ పెట ఎస్సై బాల వెంకటరమణ

**బొంరస్ పేట మండలం, ఫిబ్రవరి,14(సమయం న్యూస్) :** బొంరస్ పేట ఎస్సై బాల వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకరం రాథోడ్ సుభాష్ తండ్రి రుక్మ నాయక్ , ఫిర్యాదు మెరుకు శనివారం ఉదయం సుమారు 08:00 గంటల సమయంలో బొంరాస్ పేట మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామ చౌరస్తా సమీపంలోని ఎన్‌హెచ్-163 రోడ్డుపై యూ-టర్న్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. దీప్లా నాయక్ తండాకు చెందిన రాథోడ్ దేవ్లా నాయక్ (వయస్సు సుమారు 65 సంవత్సరాలు) తన టీవీఎస్ ఐ-క్యూబ్ స్కూటీ (నెం.టి ఎస్ 34కె 6205)పై ప్రయాణిస్తుండగా, పరిగి వైపు నుండి కొడంగల్ వైపు వెళ్తున్న యూనికాన్ బైక్ (నెం.టీజీ 34ూ 2769)ను దాని డ్రైవర్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి, ఆయన స్కూటీని ఢీకొట్టినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో దేవ్లా నాయక్‌కు రెండు కాళ్లకు రక్త గాయాలు మరియు తలకు తీవ్రమైన గాయం అయ్యాయి. మొదట ఆయనను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయగా, ప్రస్తుతం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విచారణలో యూనికాన్ బైక్ డ్రైవర్ చింతకాయల గురువేష్ (వయస్సు 23 సంవత్సరాలు), చెల్లాపూర్ గ్రామం, దౌల్తాబాద్ మండలం నివాసి అని గుర్తించబడింది.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గిఫ్ట్ సిటీ కొత్త చైర్మన్ గా ఉదయ్ కొటక్



**అహ్మదాబాద్ ఫిబ్రవరి14( సమయం న్యూస్) :** గుజరాత్ ప్రభుత్వంఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం గుజరాత్ ప్రభుత్వ పట్టణాభివృద్ధి మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.గుజరాత్ ప్రభుత్వం శుక్రవారం కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్‌ను గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్-టెక్ (గిఫ్ట్) నగరం, గాంధీనగర్ చైర్మన్‌గా నియమించింది. మాజీ బ్యూరోక్రాట్, మాజీ కేంద్ర ఆర్థిక కార్యదర్శి మరియు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ప్రధాన సలహాదారు హస్ముఖ్ అధియా స్థానంలో కోటక్ నియమితులయ్యారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందన

- తెలంగాణ పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం
- తమ సంక్షేమ పాలనకు లభించిన తీర్పు ఇదని రాహుల్ గాంధీ వ్యాఖ్య
- 116 మున్సిపాలిటీల్లో 64 కైవసం చేసుకున్న కాంగ్రెస్
- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా నష్టపోయిన బీఆర్ఎస్
- కొన్ని కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భావం

**న్యూ డిల్లీ ఫిబ్రవరి14( సమయం న్యూస్). :** తెలంగాణలో జరిగిన పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఈ ఫలితాలు తమ సంక్షేమ పాలనకు, ప్రజల తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ 'ప్రజల తెలంగాణ' లక్ష్యం స్థిరంగా ఉంటుందని హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు హస్తం ఖాతాలో చేరాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో సరిపెట్టుకుంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల కోసం స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) 100కు పైగా స్థానిక సంస్థలను గెలుచుకోగా, ఈసారి ఆ పార్టీ పనితీరు గణనీయంగా తగ్గింది. ఇక బీజేపీ సొంతంగా ఒక్క మున్సిపాలిటీని గెలవనప్పటికీ, తమ ఎంపీ స్థానాలైన కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో అతిపెద్ద పార్టీగా అవతరించింది.

మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకున్నాయి. బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో 73 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా, శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేశారు.

# ప్రేరణతో.. ప్రోత్సాహం

## విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణులు కావాలి

- విద్యార్థులు లక్ష్యాలను
- నిర్ధారించుకొని కష్టపడి చదవాలి
- విద్యతో పాటు ఆరోగ్యము ముఖ్యమే.
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగాం ఫిబ్రవరి14( సమయం న్యూస్) :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి... జిల్లా ప్రథమ స్థానం సాధించుటకు విద్యార్థులు మరింత శ్రమించి చదవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శనివారం దేవరుప్పుల లోని తిరుమల గార్డెన్, మండలంలోని 11 పాఠశాలలకు చెందిన మార్చి- 2026 ూాజ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రేరణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులు విజయోస్తు పుస్తకాలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని తద్వారా ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత పొందుటకు వీలు కలుగుతుందని సూచించారు అలాగే గత ఐదు సంవత్సరాల క్రితం 10వ తరగతి ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా చదివి జవాబులను చదువుతో పాటు వ్రాయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించుటకు దోహదపడుతుందని ఆయన తెలిపారువిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. విద్యార్థులు లక్షణాలు నిర్ధారించుకొని పక్కా ప్రణాళికల ను ఎంచుకొని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి, దృఢసంకల్పంతో అనుకున్న లక్ష్యాలన సాధించాలని తెలిపారు,కృషి, పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు విద్యార్ధులకు 10వ. తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, వార్షిక పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు జటిలమైన సబ్జెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక దృష్టి పెట్టి, అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు,పరీక్షలు అంటే భయం లేకుండా నమ్మకంగా ఉండాలని, చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమేనని అందుకు నాణ్యమైన పౌష్టిక ఆహారం తో పాటు సరిపడా నిద్ర కూడా పోవాలని తెలిపారు ,గత సంవత్సరం జిల్లాలో టాప్ మార్కులతో నిలిచిన టాపర్ లను ప్రేరణగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉత్తమ మార్కులు సాధించాలని... దృఢ సంకల్పంతో నిరంతరం కృషి చేయాలని సూచించారు అలాగే గత సంవత్సరము దేవరుప్పుల మండలంలో 546 ఉత్తమ మార్కులతో నిలిచారని, ఈసారి అంతకంటే ఎక్కువ మార్కులు సాధించాలన్నారు,వార్షిక పరీక్షలు తక్కువ సమయం ఉన్నందున, సమయాన్ని వృదా చేసుకోకుండా, పూర్తి సమయాన్ని చదువుకు కేటాయించాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు చదవడంలో పాటు రాయడం చేయాలని,గత వార్షిక ప్రశ్న పత్రాలు మోడల్ పేపర్లను చవడం వల్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు, గణితం వంటి క్లిష్టమైన అభ్యాసాల పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి, సబ్జెక్టు పై పట్టు సాధించి, పదే పదే రాయడం చదవడం చేయాలని తెలిపారు

ముఖ్యంగా చేతి వ్రాత స్పష్టంగా ఉండేవిదంగా చూసుకోవాలన్నారు. ...ప్రతి విద్యార్ధి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విజయం సాధిస్తానని బలంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మండలంలో 10వ. తరగతి విద్యార్థులను ఒక్కొక్కరిగా వారూ ఎంచుకున్న లక్ష్యాలను, ఎన్ని మార్కులు సాధిస్తారు, వారు ఏమి కావాలి అనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఆయన అందించారువిద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు తప్పక హాజరుకావాలని తెలిపారు, వివిధ కారణాలతో గైర్హాజరు కావద్దని, ఆలా అయితే సంవత్సరకాలం వృధా అవుతుందని విద్యార్థులకు ఉద్బోధించారుసబ్జెక్టులలో డల్ గా ఉన్న విద్యార్థులను గ్రహించి వారికి ప్రత్యేక తరగతులను వహించి వారికి మెలుకువలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎ.యం.ఓ. శ్రీనివాస్, ఎం ఈ ఓ జి కళావతి,మోటివేషన్ స్పీకర్ డా. వి. బ్రహ్మ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ ఈటూరు శ్రీనివాస్ రావు, సర్పంచులు కృష్ణమూర్తి, రవి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం సిపిఐ పోరుబాటలిపోరుకు సిద్ధం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల ఫిబ్రవరి :14: ( సమయం న్యూస్) :** పేదల ఇండ్ల స్థలాల కోసం పోరుకు సిద్ధం కావాలని ఇండ్ల స్థలం వచ్చేవరకు ఇంచు కూడా కదలకుండా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు చేవెళ్ల పట్టణం లోని 75వ సర్వే నంబర్ లో గల భూ పోరాట కేంద్రంలో ఈరోజు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జికి కే రామస్వామి అధ్యక్షతన జరిగిన మూడు సంవత్సరాల వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం చేసిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ నేడు పేదల కోసం బడుగు జీవుల కోసం జానెడు జాగ కోసం ఎర్రజెండా పార్టీ పేదల తరఫున పోరాడుతున్నదని జంగయ్య తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీలను ఎర్రజెండాను గొప్పగా కీర్తించడం సంతోషం కానీ అదే పార్టీలు పేదల తరఫున పోరాడుతుంటే పోలీసు కేసులు పెట్టించడం లేదా భూ పోరాటాలు నిర్వహిస్తున్న మహిళలపై దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చేవెళ్ల పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా పేదలు జానెడు జాగా కోసం ప్రభుత్వం భూమి సర్వే నెంబర్ 75 లో గుడిసెలు వేసుకొని అక్కడే జీవిస్తున్నారు అక్కడ కరెంటు సౌకర్యం లేకపోయినా మంచినీళ్ల సౌకర్యం లేకపోయినా అవస్థలు పడుతూ పేదలు పోరాడుతుంటే ప్రభుత్వ అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యే గాని వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు వార్షికోత్సవ సందర్భంగా పార్టీ పతక ఆవిష్కరణ చేశారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ,జిల్లా సమితి సభ్యులు మంజుల ,జే అంజయ్య, సుధాకర్ గౌడ్, స్వామి, కార్యకర్తలు బాబురావు ,యాదగిరి ,నర్సింలు ,శ్రీను ,రవి ,లలిత, పెంటయ్యా ,వెంకటమ్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దండి

### సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి చేస్తా -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట ఫిబ్రవరి14( సమయం న్యూస్). :** సూర్యాపేట పురపాలక సంఘాన్నిఅవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరా వృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు.నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించ లేక పోయిందన్నారు.పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మనమీద అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని ఆయన ఉపదేశించారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుం డమన్నారు.అ ందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు .ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.



# ప్రజల భద్రతకు పెద్దపీట

**సీసీ కెమెరాల ప్రారంభంలో ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**సమయం న్యూస్, సికింద్రాబాద్ :** లలితా నగర్ కాలనీ లో విబ్రన్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ సుంకు రామచందర్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం ప్రారంభించారు. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు దాదాపు రూ. 3 లక్షల ఖర్చుతో పద్మారావు గౌడ్ సూచనలకు అనుగుణంగా సుంకు రామచందర్ ఈ కెమెరాలను ప్రజోపయోగార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు, శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని తెలిపారు. తన సొంత ఖర్చుతో కాలనీకి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సుంకు రామచందర్ ను పద్మారావు గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మధుసూదన్ రావు, నేతలు నరేందర్, రత్న శేఖర్, తదితరులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



**ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఫిల్మ్‌నగర్ ఎంఆర్‌సీ కాలనీకి చెందిన నరిశెట్టి కిరణ్‌కుమార్‌ఉప్రశాంతి దంపతుల కుమార్తె చిన్నారి భవ్యశ్రీ హాఫ్ శారీ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవ్యశ్రీ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందించారు. ఆనందోత్సాహాల మధ్య వేడుకలు సాగాయి.**

**- సమయం న్యూస్, ఖైరతాబాద్**

## పరామర్శ, ఆర్థిక సాయం



**సమయం న్యూస్, సికింద్రాబాద్ :** తెలంగాణా భవన్ వద్ద ఇటీవల జరిగిన తోపులాట సందర్భంగా కింద పడిపోయి గాయపడి కోలుకుంటున్న సితఫలమండీ డివిజన్ భవానీ నగర్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు ఝాన్సీని బీఆర్ఎస్ సికింద్రాబాద్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ గురువారం ఆమె నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఆమెకు ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని రామేశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మాజీ వార్డు సభ్యుడికి పరామర్శ



**సమయం న్యూస్, దేవరకద్ర:** బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్చర్ల మండలం కావేరమ్మపేట మాజీ వార్డు సభ్యుడు భాస్కర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శనివారం పరామర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని నేహా షైన్ ఆస్పత్రికి స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భాస్కర్ రెడ్డి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న ఎర్ర శేఖర్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. చికిత్స అందిస్తున్న సంబంధిత వైద్యులతో మాట్లాడారు. భాస్కర్ రెడ్డి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటు లేకుండా ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా వైద్యులను కోరారు.

# ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన నిలబడతాం

- బీజేపీ గెలుపులో మాజీ బీఆర్ఎస్ నేతలే ఎక్కువ..
- కాంగ్రెస్ - బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం
- బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్



**సమయం న్యూస్, కరీంనగర్:** నగర పాలక సంస్థ ఎన్నికల తీర్పును గౌరవిస్తూ, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడతామని , నగర ప్రజల సమస్యలపై రాజీ పడకుండా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర ప్రజల తీర్పును శిరసావహిస్తున్నామని, తమను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్‌లో బీజేపీ సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులే ఉన్నారని, ఇతర పార్టీల నేతలను చేర్చుకుని గెలవడం బీజేపీ నైతిక విజయం కాదని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇతర మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు. మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే బండి సంజయ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని హరిశంకర్ డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన సంజయ్, అదే పార్టీకి చెందిన వారిని బీజేపీలో ఎలా చేర్చుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి రూ. 50 లక్షలు ఖర్చు చేశారని ఆరోపిస్తూ, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ , బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ హయాంలో అభ్యర్థులు అక్రమాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాలని ధైర్యంగా చెప్పారని, ఇప్పుడు బండి సంజయ్ తన కార్పొరేటర్ల విషయంలో అలాంటి హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పిన బండి సంజయ్, గెలిచిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాజకీయ ప్రతీకారం కాకుండా అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని సూచించారు. మూడేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు ఆగిపోయాయో చెప్పాలన్నారు. కేంద్ర మంత్రిగా నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాగా, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, పార్టీ కోసం శ్రమించిన వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి ,బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాచకొండ నరేష్, అనుమల్ల ఉమా శంకర్, దూలం సంపత్ గౌడ్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, దుర్గం శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# బీజేపీలో మరో ఇద్దరు ఇండిపెండెంట్ కార్పొరేటర్లు

- బీజేపీతో సంప్రదింపులు చేస్తున్ మరో ఆరుగురు కార్పొరేటర్లు
- మేయర్ ఎన్నిక నాటికి బీజేపీ బలం అనూహ్యంగా పెరిగే అవకాశం

**సమయం న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కొద్దిసేపటి క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశే ఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ ఈరోజు హైదరాబాద్ కు విచ్చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రా త్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్‌బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది. వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం... రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం...వంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య

# సూసైడ్ అటెమ్ట్ చేస్తున్నానంటూ సెల్ఫీ


- పోలీసు కేసు నుండి తప్పించుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేసిన ఘనుడు...
- నిందితుని అరెస్ట్ చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు




**సమయం న్యూస్, కరీంనగర్:** తాను చేసిన నేరం నుండి తప్పించుకునేందుకు సూసైడ్ చేసుకుంటున్నట్టుగా సెల్ఫీ వీడియో తీసి భయాందోళనలకు గురి చేసిన నిందితుని అసలు గుట్టు తేల్చారు పోలీసులు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి కేసు బారిన పడకుండా ఉండేందుకు సెల్ఫీ వీడియో తీసి... పోలీసులపై ఆరోపణలు చేసి... ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నాని బెదిరింపులకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్నఆ ప్రబుద్ధుడిని అరెస్ట్ చేశారు. ప్రేమ వ్యవహారంలో యువతిని వేధించడంతో పాటు, ఆమె కాబోయే భర్తను పిలిపించుకుని దాడి చేసి డబ్బులు, బైక్ లాక్కున్న కేసులో ఇరుక్కోవద్దన్న ఆలోచనతో పోలీసులపై లేనిపోని ఆరోపణలు చేసిన యువకుడిని పోలీసులు వెంటాడి మరీ పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...కరీంనగర్ లో ప్రేవేటు ఉద్యోగం చేసుకుంటున్న ఓ యువతితో రోమాల ఉదయ్ పరిచయం ఏర్పడింది. ఆమె సెల్ నంబర్ తీసుకున్న ఉదయ్ తరుచూ మాట్లాడుతుండేవాడు. కొద్ది రోజుల తరువాత సదరు యువతిని ప్రేమిస్తున్నానని నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే ఉదయ్ వేరే యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తున్న విషయం గురించి బాధితురాలు అడగడంతో అలాంటిదేమీ లేదని బుకాయించాడు. అయితే బాధిత యువతి పని చేస్తున్న చోట తనతో పాటు పని చేస్తున్న మరో యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలని భావించింది. తమ ఇంట్లోని పెద్దలకు ఈ విషయం చెప్పి వివాహం చేసుకోవాలనుకున్నారు. ఈ విషయం తెలిసిన ఉదయ్ జనవరి 18 2026న బాధితురాలును తన బైక్ పై తీగలగుట్టపల్లిలోని చంద్రపురి కాలనీకి తీసుకెళ్లి తన స్నేహితులతో బెదిరింపులకు గురి చేశాడు. అంతేకాకుండా ఆమె పెళ్లి చేసుకోవాలనుకున్న యువకుడిని వదిలేయాలని హెచ్చరించడంతో పాటు ఫోన్ చేసి అతన్ని పిలిపించాలని ఒత్తిడి చేశాడు. దీంతో బాధితురాలు తన కాబోయే భర్తను అక్కడకు పిలిపించగా అప్పటికే కాపు కాసి ఉన్న ఉదయ్ అతని స్నేహితులు అతన్ని బెదిరించారు. దీంతో భయాందోళనకు గురైన అతను అక్కడి నుండి వెళ్లిపోగా అతని స్నేహితులను అడ్డుకుని రూ. 50 వేలు ఇవ్వాలని బెదిరించారు. వారి వద్ద ఉన్న బైక్ తో పాటు రూ. 2 వేలు వసూలు చేసుకున్న తరువాత వారిని వదిలేశారు. ఆ తరువాత ఉదయ్ బాధిత యువతిని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో దింపి ఆమె కాబోయే భర్త దాడి చేశాడని ఫిర్యాదు చేయాలని చెప్పి వెళ్లిపోయాడు. అయితే బాధితురాలు తనపై ఉదయ్ దారుణంగా వ్యవహరించాడని, తనతో పాటు తనకు కాబోయే భర్తపై కూడా దాడి చేశాడని పిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఉదయ్ సెల్ఫీ వీడియో ద్వారా కొంతమంది పేర్లు చెప్పడంతో పాటు చేయని తప్పుకు కేసు నమోదు చేసిన సీఐ బాధ్యులంటూ ఆరోపణలు చేశాడు. పురుగుల మందు తాగినట్టుగా వీడియోలో రికార్డ్ కాగా ఆ తరువాత ఉదయ్ ఆ చూకి లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఉదయ్ కోసం గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సాంకేతికత సాయంతో ఉదయ్ కోసం ఆరా తీస్తున్న క్రమంలో శుక్రవారం ఆచూకి లభ్యం అయింది. అతన్ని అదుపులోకి తీసుకుని శనివారం కోర్టులో హాజరు పరిచినట్టుగా సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందితుడు ఉదయ్ పై గతంలో వీణవంక, కరీంనగర్ పోలీస్ స్టేషన్ లలో రెండు కేసులు నమోదయ్యాయని వివరించారు. నేర చరిత్ర ఉన్న ఉదయ్ తనను తాను కాపాడుకునేందుకు ఈ ఘటనలో బాధితులను నిందితులుగా క్రియేట్ చేయడంతో పాటు పోలీసులపై లేని పోని ఆరోపణలు చేశాడని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. వాస్తవంగా జరిగిన దానికి ఉదయ్ వీడియో ద్వారా చేసిన ఆరోపణలు ఏ మాత్రం పొంతన లేదని స్పష్టం చేశారు. చట్టం నుండి తప్పించుకునేందుకు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నట్టుగా సెల్ఫీ వీడియోలు తీసి తప్పించుకునే ప్రయత్నం చేసినట్టయితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందున్న విషయం గుర్తు పెట్టుకోవాలని సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# లైబ్రరీలో క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

**జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి నిరుద్యోగ జేఏసీ వినతి**



**సమయం న్యూస్, ఖైరతాబాద్:** చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో చదువుకునే విద్యార్థులు, నిరుద్యోగ యువతకు తక్కువ ధరకే పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకుడు సలీమ్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. చిక్కడపల్లి ప్రాంతంలో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత అధికంగా ఉన్న నేపథ్యంలో, వారికి పోషకాహారం అందించేలా అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని వారు వివరించారు. దీనికి స్పందించిన మోతే శ్రీలత శోభన్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, ఒక వారం రోజుల్లోనే చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీ ప్రాంగణంలో ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ క్యాంటీన్ ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు సలీమ్, రవి, మధు, అశోక్, శ్రీధర్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బొటానికల్ గార్డెన్ సందర్శన

**సమయం న్యూస్, కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం మహారాష్ట్ర రాష్ట్రంలోని విసాపూర్‌లో ఉన్న బొటానికల్ గార్డెన్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి తెలిపారు. వృక్ష, జంతు శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు పలు శాస్త్రీయ అంశాలపై అవగాహన పొందినట్లు పేర్కొన్నారు. బొటానికల్ గార్డెన్‌లో ఉన్న వివిధ రకాల వృక్ష సంపద, జీవ వైవిధ్యం, పరిశోధనకు ఉపయోగించే నమూనాలు, శాస్త్రీయ పరికరాల గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ప్రకృతి పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ ప్రాధాన్యతపై కూడా వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రత్యక్ష అవగాహన ఏర్పడటమే కాకుండా పరిశోధనాత్మక దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు.

## విహారయాత్రలో పాఠశాల విద్యార్థులు




**సమయం న్యూస్, తిర్యాణి:** మండలంలోని శ్రీ మేధా విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులను శనివారం విహార యాత్రకు తీసుకువెళ్లారు. పాఠశాల నిర్వహణ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ పర్యటనలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అప్పుడప్పుడు అందరితో కలిసి ఒకేచోటికి వెళ్లడం ద్వారా పరస్పర స్నేహభావం పెంపొందడంతో పాటు ఒకే కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసి భోజనం చేయడం ద్వారా సామాజిక విలువలు అలవడతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఇలాంటి విహార యాత్రలు చదువుతో పాటు పరిసరాలపై అవగాహన పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు విరాళం



**సమయం న్యూస్, ఉట్నూర్:** మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న 25 సామూహిక వివాహాల కోసం వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నదాన కార్యక్రమం నిర్వహణ కోసం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌కు వెడ్మ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోరేంగా అక్షయ్ ఆదివారం అందించారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ) మండలం మహాగాం గ్రామంలోని సంత్ సురోజి బాబా ఆశ్రమం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ సామూహిక వివాహాలు నిర్వహించనున్నారు. బలహీన వర్గాలకు చెందిన వధూవరులకు ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మెస్రం నగేశ్, సర్పంచ్ మెస్రం భూపతి తదితరులు పాల్గొన్నారు.

## గాడ్గే బాబా విగ్రహ ప్రతిష్ఠాపన



**సమయం న్యూస్, గుడిహత్నూర్:** మండల కేంద్రంలో గాడ్గే బాబా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు దోభీ కుల సంఘ అధ్యక్షుడు సచిన్ తెలంగె తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలంతా హాజరై అన్నప్రసాదాలను స్వీకరించాలని కోరారు. సమాజ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గాడ్గే బాబా ఆశయాలను అనుసరిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాడ్ విష్కాంత్, సంతోష్ గిత్తే, లక్ష్మణ్, తారా రవి, జయవంత్ తదితరులు పాల్గొన్నారు.

# బండికి అంత డబ్బు ఎక్కడిది?

- పుస్తెలమ్ముకున్నానని చెప్పిన వ్యక్తి.. అభ్యర్థులకు లక్షలాది రూపాయలు ఎలా ఇచ్చారు?
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ప్రశ్న
- కరీంనగర్‌లో ఘనంగా ఎంఐఎం 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సమయం న్యూస్, కరీంనగర్:** అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య పుస్తెలమ్మితేనే పోటీ చేశానని చెప్పుకున్న బండి సంజయ్‌కు, ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పంచడానికి లక్షలాది రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఎంఐఎం కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రశ్నించారు. శనివారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో పార్టీ 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి, కేక్‌కట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ధర్మం కోసం, దేశం కోసం అని నినదించే బండి సంజయ్.. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి లక్షలాది రూపాయలు ఇచ్చి గెలవడానికి ప్రయత్నించారని, ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనించాలని ఆయన కోరారు. కుల, మత విభేదాలు సృష్టించి బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. దేశంలో పీడిత, తాడిత వర్గాల కోసం, ముఖ్యంగా దళితులు, ముస్లింల హక్కుల కోసం పార్లమెంటులో గొంతెత్తేది కేవలం తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ మాత్రమేనని స్పష్టం చేశారు.

### ఓటమిపై సమీక్ష.. ప్రజల పక్షాన పోరాటం

కరీంనగర్ కార్పొరేషన్‌లో ఎంఐఎం పార్టీని ఆదరించి ఓటేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాని డివిజన్లపై క్షేత్రస్థాయిలో విశ్లేషణ చేస్తామన్నారు. "ఓటమిని గుణపాఠంగా తీసుకుంటాం.. లోపాలను సరిదిద్దుకుని ప్రజా సమస్యలపై రెట్టింపు ఉత్సాహంతో పోరాడతాం" అని హుస్సేన్ అన్నారు. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు త్వరలోనే కొన్ని డివిజన్ కమిటీలను మార్చి, నూతన కమిటీలను నియమిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముగ్గురు ఎంఐఎం కార్పొరేటర్లను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, కార్పొరేటర్లు మొహసీన్ మొహియుద్దీన్, ఇబ్రహీం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి**



**సమయం న్యూస్, తాండూర్:** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మాదారం ప్రాంతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మగ్గం, స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు సామాజిక గౌరవాన్ని కూడా తీసుకువస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ మహిళలు మగ్గం, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి మాదారం ప్రాంతంలో యోగా శిక్షణ తరగతులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. అనంతరం సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు పద్మ మగ్గం, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ హెచ్‌ఓడీ శ్రీనివాస్, సేవా సమితి సభ్యురాలు నళిని, శిక్షకులు శైలజ, చంద్రకళతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వజన వికాస్ మంచ్ వార్షికోత్సవం




**సమయం న్యూస్, జైనూర్:** మండలంలోని మార్లవాయి గ్రామంలో సర్వజన వికాస్ మంచ్ సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ కనక రాజు గుస్సాడి శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు తమిళనాడుకు చెందిన అడ్వకేట్ రాఘవేంద్ర, కర్ణాటకకు చెందిన శివమూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ, గిరిజన భూముల రక్షణ, భూ ఆక్రమణల నివారణ, పేదలకు చట్టపరమైన అవగాహన కల్పించడం, విద్యా చైతన్యం పెంపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నివారణ చట్టం1989 ప్రకారం గిరిజనులు, దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టి వారికి న్యాయం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలాగే పెసా చట్టం1996 అమలుపై అవగాహన కల్పించడం, గ్రామ సభల అధికారాలను బలోపేతం చేయడం, గిరిజన ప్రాంతాల్లో స్వయం పాలనను కాపాడడం తమ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం, హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సులు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు విద్యా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అవసరమైతే సుప్రీం కోర్టు వరకు కేసులు వాదించేందుకు స్వచ్ఛంద న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు వేదికగా నిలుస్తామని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల పరిరక్షణ అత్యంత అవసరమని, కార్పొరేట్ సంస్థలతో జరుగుతున్న భూస్వాధీనాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లర సర్పంచ్ వెడ్మ జంగుబాయి, కోహినూర్(బి) సర్పంచ్ సిడం విజయలక్ష్మి, శెట్టిహడుపునూర్ సర్పంచ్ ఆత్రం విజయలక్ష్మి, పోచ్చాములోద్ది సర్పంచ్ మనోహర్, జెండాగూడా సర్పంచ్ ఉయిక చందన్ షా, కనక సుదర్శన్, కనక ఆనందరావు, సీడం రమేష్, హెడ్ మాస్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వివాహాలకు సరుకులు అందజేత



**సమయం న్యూస్, జైనూర్:** సిర్పూర్(యూ) మండలం మహాగాం గ్రామంలోని సంత్ శ్రీ సురోజి బాబా ఆశ్రమంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న సామూహిక వివాహాలకు అభిమన్యు గ్రూప్ సభ్యులు అన్నదాన కార్యక్రమం కోసం శనివారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఆదివాసీ సమాజానికి చెందిన పేద కుటుంబాలకు తక్కువ ఖర్చుతో వివాహాలు జరిపించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది 25 పేద కుటుంబాలకు సామూహిక వివాహాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు అన్నదానం చేయడానికి అవసరమైన బియ్యం, పప్పులు, నూనె తదితర వస్తువులను అందించారు. కమిటీ సభ్యులు అభిమన్యు గ్రూప్ సేవా భావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు టీం నిర్వాహకుడు మెస్రం శేఖర్ బాబు, ఉపాధ్యాయులు లింగు, దత్తు దేవ్‌రావు, మార్కెట్ చైర్మన్ విశ్వనాథ్, నాయకులు మెస్రం అంబాజీ, మెడి ఆనంద్ రావు, సీతారాం, కృష్ణమూర్తి, యాదవరావు, మండల సర్పంచులు నగేష్, భూపతి, జనేరావు, చందన్ షావ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ విజయం




టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నేడు కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఇంగ్లాండ్ అద్భుత విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌ను చిత్తుచేసింది. వెస్టిండీస్ చేతిలో ఓటమి తర్వాత డీలా పడ్డ ఇంగ్లాండ్‌కు ఈ గెలుపు టానిక్‌లా పనిచేసింది. మొదట బౌలింగ్లో అదిల్ రషీద్ మాయ చేయగా, ఛేజింగ్ లో టామ్ బాంటన్ వీరోచిత ఇన్నింగ్స్ తో జట్టును గెలిపించాడు. స్కాట్లాండ్ నిర్దేశించిన 153 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మరో 10 బంతులు మిగిలి ఉండగానే, 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో ఇంగ్లాండ్ తన సూపర్-8 అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ సారథి హ్యారీ బ్రూక్ బౌలింగ్ ఎంచుకోవడంతో స్కాట్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ఇంగ్లీష్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు స్కాట్లాండ్ బ్యాటర్లు నిలవలేకపోయారు. ఆ జట్టు నిర్ణీత 19.4 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్కాట్లాండ్ తరపున రిచీ బెరింగ్టన్ 49 పరుగులతో ఒంటరి పోరాటం చేయగా, టామ్ బ్రూస్ 24 పరుగులు జోడించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో వెటరన్ స్పిన్నర్ అదిల్ రషీద్ 36 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. పేసర్ జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి స్కోరును కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (2), జాస్ బట్లర్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన జాకబ్ బెథెల్, కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా స్వీప్ షాట్లకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. దీంతో ఇంగ్లాండ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. అయితే ఈ దశలో క్రీజులోకి వచ్చిన టామ్ బాంటన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే అజేయంగా 63 పరుగులు చేశాడు. ముఖ్యంగా మార్క్ వాట్ వేసిన ఒకే ఓవర్లో మూడు భారీ సిక్సర్లు బాది మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. సామ్ కరన్ (28) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివర్లో విల్ జాక్స్ విన్నింగ్ షాట్ కొట్టి లాంఛనం పూర్తి చేశాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన టామ్ బాంటన్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ గ్రూప్-సి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపచుకుని తదుపరి దశకు వెళ్లే అవకాశాలను పెంచుకుంది. మరోవైపు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ స్కాట్లాండ్ కు నిరాశే మిగిలింది.



# టోర్నీలో బోణీ కొట్టిన ఐర్లాండ్





## ఒమన్‌పై 96 పరుగుల తేడాతో విక్టరీ

టీ20 వరల్డ్ కప్‌లో రెండు వరుస ఓటముల తర్వాత ఐర్లాండ్ అద్భుతమైన కమ్ బ్యాక్ ఇచ్చింది. శనివారం ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో ఏకంగా 96 పరుగుల తేడాతో నెగ్గి టోర్నీలో బోణీ కొట్టింది. ఐర్లాండ్ నిర్దేశించిన 236 పరుగుల లక్ష్య ఛేదనలో ఒమన్ 18 ఓవర్లలో 139 పరుగుకే కుప్పకూలింది. ఆమిర్ ఖలీమ్ (50 పరుగులు), హమ్మద్ మీర్జా (46 పరుగులు) ఇద్దరే రాణించారు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో జోషువా లిటిల్ 3, బ్యారీ మెక్ , మ్యాథ్యూ హాంపీర్స్ చెరో 2, జార్జ్ డాక్రెల్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. లోర్కన్ టక్కర్ (94 పరుగులు; 51 బంతుల్లో; 10x4, 4x6), డిలానీ (56 పరుగులు; 30 బంతుల్లో; 3x4, 4x6), జార్జ్ డాక్రెల్ (35 పరుగులు, 9 బంతుల్లోనే, 5 సిక్స్ లు) రాణించడంతో భారీ స్కోర్ దక్కింది. ఈ వరల్డ్ కప్ ఎడిషన్ లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ 3, షా ఫైసల్, ఆమిర్ ఖలీమ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. భారీ ఇన్నింగ్స్ తో రాణించిన లోర్కన్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇక టీ20ల్లో పరుగుల పరంగా ఐర్లాండ్ కు ఇది మూడో అత్యధిక మార్జిన్ విజయం. 2023లో ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్ లో ఐర్లాండ్ ఏకంగా 128 పరుగుల తేడాతో నెగ్గింది. టీ20 హిస్టరీలో ఆ జట్టుకు బిగ్గెస్ట్ మార్జిన్ తో విజయం సాధించిన మ్యాచ్ ఇదే. దీని తర్వాత 2017లో స్కాట్లాండ్ తో 98 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇది రెండో అత్యధికం. అలాగే ఈ మ్యాచ్ లో ఇంకో అరుదైన ఘతన నమోదైంది. ఇరుజట్లలోని ఎడమచేతి వాటం బౌలర్లు ఈ మ్యాచ్ లో 11 వికెట్లు పడగొట్టారు. ఒక టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ లో ఎడమచేతి వాటం బౌలర్లు అత్యధిక వికెట్లు పడగొట్టిన మ్యాచ్ ఇదే. బంగ్లాదేశ్ జం ఒమన్ మ్యాచ్ తో ఈ మ్యాచ్ నిలిచింది. అది 2021 వరల్డ్ కప్ లో జరిగింది.

**ఐర్లాండ్ తుది జట్టు : రాస్ అడైర్, టిమ్ టెక్టర్, హ్యారీ టెక్టర్, లోర్కాన్ టక్కర్ (కెప్టెన్, వికెట్ కీపర్), కర్టిస్ కాంఫర్, జార్జ్ డాక్రెల్, గారెత్ డెలానీ, మార్క్ అడైర్, బారీ మెక్కార్తీ, మాథ్యూ హంఫ్రీస్, జాషువా లిటిల్**

**ఒమన్ తుది జట్టు : అమీర్ కలీం, జతీందర్ సింగ్ (కెప్టెన్), హమ్మద్ మీర్జా, ఆశిష్ ఒడెదర, మహ్మద్ నదీమ్, జితేన్ రామానంది, వినాయక్ శుక్లా (వికెట్ కీపర్), నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మహ్మద్, షా ఫైజల్, షకీల్ అహ్మద్**

# ప్రియురాలికి హార్దిక్ పాండ్యా మరిచిపోలేని జ్ఞాపకం



ఫిబ్రవరి 15న పాకిస్తాన్‌తో హైవోల్టేజ్ ఉన్నప్పటికీ భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్ మహికా శర్మకు ఈ వాలెంటైన్స్ డేని మరింత ప్రత్యేకంగా మార్చారు. తన గర్ల్‌ఫ్రెండ్ పేరులోని మొదటి అక్షరం 'వీ'ని తన మెడ వెనుక భాగంలో పాండ్యా టాటూ వేయించుకున్నాడు. ఈ టాటూను సెలబ్రిటీ టాటూ ఆర్టిస్ట్ సన్నీ భానుశాలి, లీడ్ ఆర్టిస్ట్ తుషార్ మరానే రూపొందించారు. హార్దిక్ ఎం అక్షరంతో కొత్త టాటూ మహికా శర్మపై తన ప్రేమను వ్యక్తం చేస్తోంది. ఈ వాలెంటైన్స్ డే ఆమెకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఫ్యాన్స్ సైతం కామెంట్లు చేస్తున్నారు. టీమ్ సమాచారం ప్రకారం, హార్దిక్ పాండ్యా మొదట మహికా కోసం కేవలం ఒక చిన్న టాటూ వేయించుకోవాలని అనుకున్నాడు. కానీ వారు తమ రిలేషన్, ఒకరి గురించి ఒకరు మాట్లాడుకుంటున్నప్పుడు, ఆ ఐడియా పెద్దదిగా మారింది. చివరికి వాలెంటైన్స్ డే గిఫ్ట్ గా మారింది. టాటూలో మీరు గమనిస్తే.. 2 చిరుతపులులు ఉన్నాయి. మొదటి చిరుతపులి చాలా పవర్‌ఫుల్, నేచురల్‌గా కనిపిస్తుంది. ఇది హార్దిక్ పాండ్యా బలాన్ని, శ్రమను సూచిస్తుంది. రెండో చిరుతపులి లైన్ ఆర్ట్‌లో రూపొందించారు. ఇది మొదటి చిరుత చుట్టూ తిరుగుతున్నట్లు ఉంటుంది. తన గాళ్‌ఫ్రెండ్ మహికా పేరులోని మొదటి అక్షరం 'వీ' స్పష్టంగా కనిపిస్తుంది. హార్దిక్ మొదట కేవలం మహికా పేరులోని మొదటి అక్షరాన్ని మాత్రమే టాటూ వేయించుకోవాలని భావించాడని సన్నీ భానుశాలి తెలిపారు. కానీ మాట్లాడుతున్న సమయంలో వారి బంధంలోని ఒక స్పెషల్ స్టోరీ బయటకు వచ్చింది. వారు ఒకరికొకరు బలాన్ని అందించే పార్ట్‌నర్స్ కావాలని భావించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్థవంతంగా చూపించడానికి చిరుతపులి టాటూ సరైన చిహ్నంగా మారింది. ఈ టాటూ కేవలం ఫ్యాషన్ కోసం మాత్రమే కాదు. కొన్ని టాటూలు కేవలం అడిగితే, లేక ఎవరైనా సూచిస్తే వేసుకుంటారు. కానీ కొన్ని వాటంతట అవే రూపుదిద్దుకుంటాయి. హార్దిక్ ఈ టాటూ నమ్మకంతో పాటు భావోద్వేగంతో తయారైంది. టాటూ ఏదైనా రియల్ స్టోరీని ప్రతిబింబించినప్పుడు, అది కేవలం రంగుగా మాత్రం మిగిలిపోదు. వారికి, ప్రియమైన వ్యక్తికి అది ఒక జ్ఞాపకంగా మారుతుంది. హార్దిక్ పాండ్యా గత ఏడాది 2025లో మహికా శర్మతో తన రిలేషన్ పై స్పందించాడు. ప్రస్తుతం వీరు ప్రేమలో మునిగి తేలుతున్నారు. గతంలో హార్దిక్ పాండ్యా విదేశీ మోడల్, బాలీవుడ్ నటి నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ మే 2020లో ఇంట్లోనే సాధారణంగా వివాహం చేసుకోగా, ఫిబ్రవరి 2023లో రాజస్థాన్‌లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం వైభవంగా పెళ్లి చేసుకున్నారు. ఏడాదిన్నరలోనే కథ ముగిసింది. అభిప్రాయభేదాలు రావడంతో జూలై 2024లో వారు విడిపోతున్నట్లు ప్రకటించారు. వీరికి కుమారుడు అగస్త్య ఉండగా.. బాలుడి బాధ్యతలను ఇద్దరూ చూసుకుంటున్నారు.

# ఏప్రిల్ 1న మా పెళ్లి!



సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. 'ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

### ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్

# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.






# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్‌తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ప్లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ఘట్టమనేని మరో వారసుడు

# జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి.







# లోకేశ్ హీరోగా డీసీ

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్‌లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**